بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్, నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

సంపుటి 4

సంచిక 37-38

వార్షిక చందా 500/-రూ॥

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

www.akhbarbadrqadian.in

**12-19 సెప్టెంబర్ 2019, 12-19 ముహర్రమ్ 1441, హి.ఖ, 12-19 తబూక్ 1398, హి.శ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَسَارِعُوۡۤا اِلٰی مَغۡفِرَۃٍ مِّنۡ رَّبِّکُمۡ وَجَنَّۃٍ عَرۡضُہَا السَّمٰوٰتُ وَالۡاَرۡضُ ۙ اُعِدَّتۡ لِلۡمُتَّقِیۡنَ

"భూమ్యాకాశముల వైశాల్యముతో సమానమైన, దైవ భీతి గల వారి కొరకు సిద్ధము చేయబడిన స్వర్గమును కోరుకొనుడు. మీ ప్రభువును క్షమాభిక్షనర్థించుటకు ఒకరితో నొకరు పోటి పడి ముందంజ వేయుడు."

(ఆలే ఇమ్రాన్: 134)

ఆధ్యాత్మిక మహిమలనగా అవి కేవలం ముసల్మానుల ఊహాగానాలని భావించ కూడదు. నేటి కాలపు తత్వవేత్తలు ఒక విధముగా చెప్పదలచినచో తాత్విక వ్యతిరేకులు ఖుర్ఆన్ మజీద్ ఒక అద్భుతం అని స్వీకరించుటకు సిద్ధముగా లేరు. సయ్యద్ అహ్మద్ కూడ పొరపాటు పడ్డాడు. ఖుర్ఆన్ స్పష్టత, వివరణాత్మకతను అద్భుతం అని విశ్వసించలేదు.

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

### ఖుర్ఆన్ మజీద్ యొక్క స్పష్టత, వివరణాత్మకత:-

ఆధ్యాత్మిక మహిమలనగా అవి కేవలం ముసల్మానుల ఊహాగానాలని భావించ కూడదు. నేటి కాలపు తత్వవేత్తలు ఒక విధముగా చెప్పదలచినచో తాత్విక వ్యతిరేకులు ఖుర్ఆన్ మజీద్ ఒక అద్భుతం అని స్వీకరించుటకు సిద్ధముగా లేరు. సయ్యద్ అహ్మద్ కూడ పొరపాటు పడ్డాడు. ఖుర్ఆన్ స్పష్టత, వివరణాత్మకతను అద్భుతం అని విశ్వసించలేదు. సయ్యద్ అహ్మద్ అద్భుతాలను వ్యతిరేకించారనే విషయాన్ని గుర్తుచేసుకున్నప్పుడు చాలా బాధ వేస్తుంది. ఏ విధముగా కూడ సయ్యద్ గారు అద్భుతంగా స్వీకరించుటకు సిద్ధముగా లేరు. ఎందుకనగా వారు ఒక సాధారణ వ్యక్తి కూడ లేదా ఒక ఉన్నతమైన వ్యక్తి కూడ ఖుర్ఆన్‌కు భిన్నముగా మరో గ్రంథమును సమకూర్చును అనే అభిప్రాయమును కల్గి యున్నారు. కాని విచారకరమైన విషయమేమనగా పవిత్ర ఖుర్ఆన్‌ను తీసుకవచ్చిన వారి వైభవమును గూర్చి సుహుఫన్ ముృతహ్హరతన్ ఫీహా కుతుబున్ ఖయ్యిమతున్ (బయ్యిన: 3,4) తెల్పబడిందనే విషయాన్ని కూడ గ్రహించలేకపోయాడు. అర్థం: ఇది ఎంతటి గొప్ప గ్రంథమనగా ఇందులో అన్ని గ్రంథాలు అన్ని సత్యనిరూపణలు గలవు. సాధరణ భాషలో గ్రంథమనగా మానవుడు స్వభావ రీత్య అనుకరించాలని భావించే అంశాలు.

### పవిత్ర ఖుర్ఆన్ సమగ్రత:-

పవిత్ర ఖుర్ఆన్ విజ్ఞత, వివేకముల సమగ్ర గ్రంథము. ఇందులో అనుచిత వాక్యలకు, ఊహాగానాలకు ఎలాంటి చోటు లేదు. ప్రతి విషయమును గూర్చి ఈ గ్రంథమే వివరణనిస్తుంది. అన్ని రకాల అవసరాలను తీర్చు అంశాలు ఇందులో గలవు. ఆ గ్రంథము ప్రతి కోణంలో ఒక సంకేతము, ఒక నిదర్శనం. ఒకవేళ ఎవరైన తిరస్కరించినచో మేము అన్ని కోణాలలో ఆ గ్రంథ వైభవమును నిరూపించి చూపుటకు సిద్ధముగా ఉన్నాము. నేటి కాలంలో దైవంపై, దైవఏకత్వంపై చాలా భయంకరమైన దాడులు చేయుచున్నారు. క్రైస్తవులు కూడ భయంకరమైన దాడులు చేసారు, వ్రాతలు వ్రాసారు. కాని వారు వ్రాసిన వ్రాతలన్నియు ఇస్లాం యొక్క దేవున్ని గూర్చియే వ్రాసారు. అంతేగాని సిలువపై శాపగ్రస్థునిగా మరణించిన నిస్సహాయ దేవుని గురించి వ్రాయలేదు. అల్లాహ్ తాలా ఉనికి, స్వభావమును గూర్చి అవహేళనగా వ్రాతలు వ్రాయుటకు కలంను పట్టిన వ్యక్తి చివరికి ఇస్లాం ప్రవేశపెట్టిన దైవం వైపు అకర్శితుడగునని నేను ప్రమాణపూర్తిగా తెల్పుచున్నాను. ఎందుకనగా మానవ స్వభావపు ప్రతి కాగితంలో అతని ఆనవాళ్ళు కనిపించును. స్వభావరీత్య కూడ మానవుడు ఆ దైవ లక్షణాలనే కల్గి యున్నాడు. మొత్తానికి ఇలాంటి వ్యక్తి తన పాదమును కదిల్చినప్పుడు తిరిగి ఇస్లాం వైపు మరలి వచ్చును. ఇది కూడ ఒక వైభవోపేతమైన నిదర్శనం.

### పవిత్ర ఖుర్ఆన్ చాలెంజ్:-

ఒకవేళ ఎవరైన పవిత్ర ఖుర్ఆన్ యొక్క ఈ అద్భుతమును తిరస్కరించినచో ఒక కోణంలోనే మనం ప్రజలను పరీక్షించి చూచెదము. అనగా ఒకవేళ పవిత్ర ఖుర్ఆన్‌ను దైవ గ్రంథముగా భావించనిచో, అలా తిరస్కరించు వారు నేటి ప్రగతి మరియు సామాజిక కాలములో దేవుని ఉనికిపై ఆధారాలను పేర్కొనవలెను. మేము ఆ ఆధారములన్నింటిని పవిత్ర ఖుర్ఆన్ నుండి చూపించెదము. ఒకవేళ వారు దేవుని ఏకత్వంను గూర్చి ఆధారాలను చూపినచో వాటికి కూడ మేము పవిత్ర ఖుర్ఆన్ నుండియే ఆధారాలను వెతికి తీసి చూపెట్టదము. వారు ఇవి పవిత్ర ఖుర్ఆన్‌లో లేనట్టి ఆధారములు అని వాగ్దానం కూడ చేయవలెను. లేదా సత్య నిరూపితాలు, పవిత్ర బోధనలు ఇవి అని తెల్పుచూ ఈ ఆధారములు పవిత్ర ఖుర్ఆన్‌లో లేవని వాగ్దానము చేయవలెను. అప్పుడు మేము ఎంతో స్పష్టతతో పవిత్ర ఖుర్ఆన్‌లో ఉన్నటు వంటి ఫీహా కుతుబున్ ఖయ్యిమతున్ (బయ్యిన: 4) అను వాగ్దానమెంత సత్యమైనదో, స్వచ్ఛమైనదో వారికి చూపెదము. లేదా వారు వాస్తవంపై, స్వాభావిక ధర్మంపై ఆధారాలు పేర్కొన్నప్పటికి అందుకు కూడ మేము అన్ని కోణాలలో పవిత్ర ఖుర్ఆన్ యొక్క వైభవమును నిరూపించి చూపెదము. అంతేగాక సత్య నిదర్శనములు అన్నియు, పవిత్ర బోధనలన్నియు ఈ గ్రంథములోనే గలవని నిరూపించెదము.

**(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 70).**

### 125వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 125వ జల్సా సాలానా ఖాదియాన్ కొరకు 27, 28, 29, డిసెంబర్ 2019 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్. ( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన గత ఆదివారం యు.కే జల్సా సాలాన విజయవంతముగా ముగిసింది. అల్లాహ్ తాలా అసంఖ్యాక శుభములు ఆ జల్సాతో ముడిపడి యున్నవి. అల్లాహ్ తాలా అనుగ్రహం వలనే మనం అందుకు అర్హులమవుతుంటాము. జల్సా తరువాత వచ్చే జుమా రోజున ఆయా శుభములను గూర్చి ప్రస్తావించడం జరుగుతుంది. అల్లాహ్ తాలా అనుగ్రహము వలన జమాఅత్ సభ్యులపై ఈ జల్సా ఒక ప్రత్యేక ప్రభావంను చూపడమే కాకుండా ఇతరులపై కూడ చాలా గొప్ప ప్రభావంను చూపుతుంది. ఇతరులు జల్సా నిర్వాహణను ఒక ప్రత్యేక దృష్టితో చూస్తుంటారు. వారికి క్రొత్త క్రొత్త విషయాలు అర్థమవుతుంటాయి.

అదే విధముగా బుకీనా ఫాసూ నుండియే పార్లమెంట్ సభ్యులైన సాయూబరాగో గారు జల్సాలో పాల్గొన్నారు. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పిరి. "జల్సా వాతవరణం ఎంతో బాగుంది. ప్రతి పనిని క్రమ పద్ధతిలో నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్కరు ప్రోత్సాహికులే, ప్రపంచ నలు దేశాల నుండి వచ్చిన అహ్మదీయ స్త్రీ, పురుషులు, పెద్దలు ఇస్లాం సేవకొరకు తమను తాము అంకితం చేసుకున్నారు. నేడు ఇస్లాం ధర్మము అహ్మదియ్య జమాఅత్ ద్వారనే వ్యాపిస్తుందని నేను భావిస్తున్నాను. అహ్మదీయులు పరస్పరం ఒకరికొకరు సహకరించుకుంటూ ఇతరులకు సహాయమును అందించుటకు ఎల్లవేళల సిద్ధముగా ఉంటారు."

మరల మరాకిష్ నుండి వచ్చిన ఒక అతిథుడు జల్సాలో పాల్గొన్నారు. వీరు తత్త్వ శాస్త్రమునకు ప్రొఫెసర్‌గా పని చేయుచున్నారు. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పిరి. " జల్సా నుండి మేమొక మంచి ఆదర్శమును పొందాము. జమాఅత్‌ను నిగూఢముగా అర్థం చేసుకొనుటకు ఇదొక సువర్ణ అవకాశము. మేము ఈ అంర్జాతీయ జల్సాలో పాల్గొని జమాఅత్ యొక్క పటిష్టత గల నిర్వాహణ వ్యవస్థలను, శాఖలను, అతిథులను సాధరముగా ఆహ్వానించడంను చూశాము. అంతేగాకా ఇస్లాం మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ప్రతీకగా నిలుచునట్టి జమాఅత్ యొక్క ఉత్తమ లక్షణాలను అధ్యాయనం చేశాము. ఈ జల్సా వలన వ్యతిరేకుల అసత్య ప్రచారముల వాస్తవికత కూడ మాకు తెలిసింది.

మరల బ్రెజిల్ నుండి వచ్చిన అతిథి మోరో హెన్రీఖ్ గారు జల్సాలో పాల్గొన్నారు. వీరు పెట్రో పోలిస్ నగర కౌన్సిల్‌కు అధ్యక్షులు. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పినారు. " ఇంత వైభవోపేతమైన ఇస్లామీయా వార్షిక బహిరంగ సభలో మా బ్రెజిల్ దేశ ప్రతినిధిగా పాల్గొన్నందుకు నాకు చాలా ఆనందం కల్గుతుంది. వర్తమాన ఖలీఫా గారి ప్రసంగాలన్నియు స్వచ్ఛమైన ఇస్లాం బోధనలకు ప్రతీకగా నిలిచాయి. వారు పలుకులు హృదయాలను ప్రభావితం చేస్తాయి. జల్సా మూడు రోజులు నేను ఆధ్యాత్మిక వాతవరణంలోనే గడిపాను. ఈ మూడు రోజులలో ఎప్పుడు కూడ అలసి పోయినట్లు గాని, విసుగు చెందినట్లు గాని అనిపించలేదు. జల్సా ప్రాంగణంలో నమాజ్ సల్పునప్పుడు ఒకరి పిలుపై కూర్చోవడం, నిలబడడం వంటి అసాధారణ దృశ్యాలను చూసి నేను ఆశ్చర్యపోయాను."

నమాజ్ తరువాత నేనొక పరోక్ష జనాజ నమాజ్‌ను చదువించెదను. ఆ జనాజ ముజీబుర్రహ్మాన్ అడ్వకెట్ గారిది. వీరు జులై 30, 2019న 85 సంవత్సరాల వయస్సులో తాహిర్ ఆర్ట్ ఇన్స్టిట్యూట్‌లో పరమపదించిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నాఇలైహి రాజివూన్.

సయ్యద్నా అమీరుల్ మువిునీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 09 ఆగష్టు 2019 ( 09 జహూర్ 1398 హి.ష) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన గత ఆదివారం యు.కే జల్సా సాలాన విజయవంతముగా ముగిసింది. అల్లాహ్ తాలా అసంఖ్యాక శుభములు ఆ జల్సాతో ముడిపడి యున్నవి. అల్లాహ్ తాలా అనుగ్రహం వలనే మనం అందుకు అర్హులమవుతుంటాము. జల్సా తరువాత వచ్చే జుమా రోజున ఆయా శుభములను గూర్చి ప్రస్తావించడం జరుగుతుంది. అల్లాహ్ తాలా అనుగ్రహము వలన జమాఅత్ సభ్యులపై ఈ జల్సా ఒక ప్రత్యేక ప్రభావంను చూపడమే కాకుండా ఇతరులపై కూడ చాలా గొప్ప ప్రభావంను చూపుతుంది. ఇతరులు జల్సా నిర్వాహణను ఒక ప్రత్యేక దృష్టితో చూస్తుంటారు. వారికి క్రొత్త క్రొత్త విషయాలు అర్థమవుతుంటాయి. ఇస్లాంను గూర్చి వారిలో ఉన్నటువంటి భయాందోళనలు తొలిగి పోతుంటాయి. ఇలాంటి విశ్వాసభరిత అంశాలను సాధారణముగా నేను జల్సా తరువాత వచ్చునట్టి జుమాలో ప్రస్తావిస్తాను. కావున ఈ రోజు కూడ ఆయా అంశాలను నేను ప్రస్తావించెదను. ఈ క్రమములోనే ముందుగా నేను వివిద శాఖలకు చెందిన సేవకులకు సేవకురాల్లకు కృతజ్ఞతలు తెల్పుచున్నాను. వీరే వివిధ శాఖలలో వివిధ బాధ్యతలను నిర్వహించినారు. సేవకుల స్థాయి నుండి అధికారుల స్థాయి వరకు, పురుషులు, మహిళలు, బాలలు, యువకులు, వృద్ధులు అందరు నిస్వార్థముగా సేవలందించారు. ఇతరుల ముందు తమ నడవడిక ద్వారా ఆచరణాత్మకమైన ఆదర్శవంతమైన జీవితంతో ఇస్లాం యొక్క స్వచ్ఛమైన బోధనలను వారు ప్రవేశ పెట్టుచుండిరి. ప్రత్యేకించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథులకు సేవ చేయుటకు అధిక సంఖ్యలో తమను తాము అంకితం చేసుకున్న సేవకులు కృతజ్ఞతకు చాలా అర్హులు. వాస్తవానికి ఈ సహాయకులే ఎక్కువ బాధ్యతలు నిర్వహిస్తుంటారు. అల్లాహ్ తాలా వీరందరికి ప్రతి ఫలమును అందించుగాకా!. జల్సా సేవకులు కాకుండా శాశ్వతముగా కార్యాలయాలలో సేవలందించు సేవకులు కూడ గలరు. వారిలో ఎం.టి.ఏ సేవకులు కూడ ఉన్నారు. అందులో యు.కేకు చెందిన స్వచ్ఛంధ సేవకులున్నారు. ఇతర దేశాలనుండి కూడ స్వచ్ఛంధముగా సేవలందించుటకు వస్తుంటారు. కొన్ని డ్యాకుమెంట్రీలను కూడ ప్రదర్శించడం జరిగింది. స్టూడియోలో కూడ కొన్ని కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. వాటిని రూపొందించుటకు, ఆయా కార్యక్రమాలలో సహాయ సహకారములందించుటకు చేరుకోవడం జరిగింది. మొత్తానికి జల్సా సమయంలో అన్ని శాఖలు వాటి వాటి ప్రధాన బాధ్యతలను నిర్వహిస్తుంటాయి. అదే విధముగా రివ్యూఆఫ్ రిలీజియన్ వారు ప్రదర్శన నిర్వహించారు. అందులో ఖగోళశాస్త్రమునకు చెందిన అంశాలు ఉంటాయి కావున ఆ ప్రదర్శన కూడ చాలా ప్రభావితులను చేస్తుంది. అదే విధముగా ఫోటో ప్రదర్శన శాల, ఈ శాఖలకు చెందిన కార్యక్రమాలకై చాలా రోజుల ముందు నుండే ఏర్పాట్లు సిద్ధము చేసుకోవలసి ఉంటుంది. కావున కొందరు ముందు నుండి ఆయా కార్యక్రమాలలో భాగస్వాములవుతారు, మరి కొందరు ఆయా కార్యక్రమాల నిర్వాహన తరువాత సామాగ్రిని సర్దుటలో సహకరిస్తుంటారు. ఈ విధముగా చూసినచో వీరందరు మన కృతజ్ఞతలకు అర్హులు. ఇప్పుడు నేను కొందరి అభిప్రాయాలను సమయానుకూలముగా సంక్షిప్తముగా ప్రస్తావించెదను.

బెనీన్ నుండి ముస్లిం కమ్యూనిటి వైస్ ప్రెసిడెంట్ మాలే హొసో యాకూబ్ సాహెబ్ ఈ సంవత్సరం జల్సాలో పాల్గొన్నారు. వారుతమ అభిప్రాయమును ఇట్టు తెల్పిరి. "నేను 20కి పైగా హజ్‌యాత్రలు చేశాను. కాని అహ్మదియ్య జమాఅత్ జల్సా నిర్వాహణ ఏర్పాట్లు వాటి కన్న ఎంతో ఎక్కువ ఉత్తమముగా కనిపించాయి. జల్సా వాతవరణంను నేను నా జీవితంలో ఎన్నడు చూడలేదు. నేను అనేక ధార్మిక సమావేశాలలో, వేడుకలలో పాల్గొన్నాను. కాని జల్సా సాలాన వంటి వాతవరణాన్ని నేను ఎక్కడ చూడలేదు. విమానాశ్రయం నుండి జల్సా ప్రాంగణాల వరకు చేసిన ఏర్పాట్లను చూసినచో నేను ఇంట్లోనే ఉన్నాను అని తలపించేలా ఉన్నాయి. అంతేగాకుండా జల్సాలో

నేను వివిధ వృత్తులకు, తెగలకు చెందిన వారిని కూడ చూశాను. ఇంజనీర్స్, డాక్టర్స్, ప్రొఫేసర్స్, విద్యావేత్తలు ఎంతో విధేయతతో మా అందరికి సేవలు చేయడం చూశాను. పైగా వారందరు సేవ చేయు భాగ్యము లభించినందుకు ఆనందిస్తున్నారు." మరల వారు నా ఉపన్యాసంను గూర్చి తెల్పుచూ "ఖలీఫాగారి ఉపన్యాసముల ద్వారా స్వచ్ఛమైన ఇస్లాం సందేశం మాకు తెలిసింది. ఈ సందేశము అంతర్జాతీయ ఇస్లాం ధర్మమునకు, ముసల్మానులకు చాలా ముఖ్యం. ఈ సందేశము ద్వారా ఇస్లాం ధర్మము పట్ల ఉన్న భయాందోళనలు దూరమవుతాయి. ఈ జల్సాలో పాల్గొని నేను అనేక విషయాలను నేర్చుకున్నాను. అహ్మదియ్యత్ యే స్వచ్ఛమైన ఇస్లాం. ఇతరుల అసత్య ప్రచారాలను పట్టించుకోకుండా అహ్మదియ్యత్ నుండి ఇస్లాంను గూర్చి నేర్చుకొమ్మని నేను బెనీన్‌కు వెళ్ళిన తరువాత అక్కడి ప్రజలకు తెలియజేస్తాను. కేవలం అహ్మదీయులే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంగారి నిజమైన వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పుచున్నారు."

అదే విధముగా బుకీనా ఫాసూ నుండి దేవాదయశాఖ, హోం శాఖ మరియు దేశ అంతర్గత వ్యవహారల శాఖల మంత్రివర్యులైన సిమోవన్ సవాదుగో గారు జల్సాలో పాల్గొన్నారు. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పినారు. "నేనొక దేవాధయ ధర్మాధాయ శాఖ మంత్రిని అయినందున నేను అన్ని ధర్మాలను గౌరవిస్తుంటాను. ఈ జల్సాలో పాల్గొనడం ద్వారా నాలో కల్గినటువంటి అనేక ప్రశ్నలకు సమాధానలు లభించాయి. నేను అడుగక ముందే నా ప్రశ్నలకు సమాధానం లభించింది. నాకు ఎన్నో విధాలుగా ఇవి సహాయపడుతాయి. నేను మొదటి సారిగా జల్సాలో పాల్గొన్నాను. జల్సా పవిత్ర వాతవరణం, సద్భావన గల ఆలోచనలు ఆధ్యాత్మికపరంగా కూడ నాకు ఎంతో మేలు చేశాయి. మనమందరం ప్రేమానురాగాలతో, సద్గుణాలతో, విధానాల ననుసరిస్తూ కలిసి మెలసి జీవనంను కొనసాగించవచ్చును." మరల వారు జల్సాలో సేవలందించిన సేవకులనుద్దేశించి ఇట్లనిరి. "జల్సాలో సేవలందించు సేవకులు మరుగుదొడ్లను శుభ్రం చేయుచుండిరి. పాత్రలు కడుగుచున్నారు, చిన్న చిన్న పిల్లలు మంచి నీళ్ళు అందిస్తున్నారు. ఇవన్ని త్యాగస్ఫూర్తి లేకుండా చేయలేరు. ఇతరులకు సహాయం చేయాలనే ఆలోచన ఎంతో గొప్పది. నేను ఫజల్ మస్జిద్‌కు కూడ వెళ్ళాను. చిన్న మస్జిద్ అయినప్పటికి ప్రారంభపు కాలపు మస్జిద్. అది సాధారణముగా ఉన్నప్పటికి ఆకర్షణీయముగా గలదు. చాలా అందముగా గలదు." మరల బైఅత్‌ను గూర్చి వారిట్లనిరి. "విధేయత, స్వచ్ఛత, అనుసరణలతో కూడిన ఈ గొలసుకట్టు నిజానికి ప్రపంచానికి ఒక నిదర్శనం. ప్రపంచీకులు ఖలీఫా పిలుపును అర్థం చేసుకోవడం లేదు. నేడు ప్రపంచం సహజవనరుల వెనుక పరుగెడుచున్నది. ఈ ప్రాపంచిక పరుగు పందాలు మానవునికి నష్టాన్ని చేకూర్చుతున్నాయి." మరల వారు నా గురించి ఇట్లనిరి. "ఖలీఫాగారు తమ ప్రసంగంలో ఒక ఆదర్శవంతమైన సమాజానికి కావలసిన ప్రణాళికకు రూపకల్పన చేశారు. తల్లిదండ్రుల హక్కులు, పిల్లల హక్కులను గూర్చి ఖలీఫా గారు జల్సా ముగింపు ప్రసంగంలో ప్రసంగించారు. అతిథులందరు ఈ ఉపన్యాసానికి చాలా ప్రభావితులైనారు." అనేకులు ఆ ప్రసంగమును గూర్చి ఈ విధమైన అభిప్రాయమునే వ్యక్తపర్చారు.

అదే విధముగా బుకీనా ఫాసూ నుండియే పార్లమెంట్ సభ్యులైన సాయూబరాగో గారు జల్సాలో పాల్గొన్నారు. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పిరి. "జల్సా వాతవరణం ఎంతో బాగుంది. ప్రతి పనిని క్రమ పద్ధతిలో నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్కరు ప్రోత్సాహికులే, ప్రపంచ నలు దేశాల నుండి వచ్చిన అహ్మదీయ స్త్రీ, పురుషులు, పెద్దలు ఇస్లాం సేవకొరకు తమను తాము అంకితం చేసుకున్నారు. నేడు ఇస్లాం ధర్మము అహ్మదియ్యా జమాఅత్ ద్వారనే వ్యాపిస్తుందని నేను భావిస్తున్నాను. అహ్మదీయులు పరస్పరం ఒకరికొకరు సహకరించుకుంటూ ఇతరులకు సహాయమును అందించుటకు ఎల్లవేళల సిద్ధముగా ఉంటారు." ఆ తరువాత వారు నా గూర్చి తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి. "మీరు మా పాలకుల కొరకు, శాంతి స్థాపన కొరకు దుఆ చేశారు. ఇది మాకు ఒక పెట్టుబడిలాంటింది. జల్సాలో పాల్గొనుటకు వచ్చినప్పుడు మమ్ములను ఎంతో సాదరముగా ఆహ్వానించారు. ఖలీఫా గారి ఇతర ప్రసంగాలు కూడ చాలా ప్రభావితం చేశాయి."

మరల యూనాన్ నుండి వచ్చిన చీఫ్ రిబాయే ఆఫ్ అథెన్స్ గారైన గేబ్రియల్ నిగ్రెన్ గారు తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించారు. ఈ అంతర్జాతీయ జల్సా సాలానాలో పాల్గొను అవకాశమును కల్పించినందుకు నేను ముందుగా అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెల్పుకుంటున్నాను. జల్సా వాతవరణము, నిర్వాహకులు, పాల్గొను సభ్యులు అందరు విశాల దృక్పథంను కల్గియున్నారు. అహ్మదియ్యా జమాఅత్ లక్ష్యము, నినాదమును చూసినచో అందరిని ప్రేమించు అనేభావన ఉప్పొంగును. నేను కూడ ఒక మతానికి చెందిన వాడనైనందున ఇతరుల మతాలను, వారి సిద్ధాంతాలను ఆదరిస్తూ, గౌరవిస్తుంటాను. నేను కలిసిన, మాట్లాడిన ఇమాంలందరు మనస్ఫూర్తిగా నన్ను గౌరవిస్తూ అభినందించే వారు." మరల వారిట్లనిరి. "నేను నా ప్రత్యేకమైన గుర్తింపు గల టోపిని తలపై ధరించకుండానే వేల మంది ముసల్మాను సోదరుల మధ్య తిరిగేవాడిని. ఇతర ప్రాంతాలలో కనిపించే అవకాశాలకు ఈ అవకాశము పూర్తి భిన్నమైనది. అన్ని విధాలుగా నా మంచి చెడులను గూర్చి చూసుకోవడం జరిగింది. నా అభిరుచికి అనుగుణముగా వంటలు ఏర్పాటు చేయడం జరిగింది. నేను ఎప్పుడు నవాఫిల్ నమాజ్‌లు చేసుకోవాలన్న అందుకు తగిన సౌకర్యాలు కల్పించేవారు. ఇవన్ని సులవైన విషయాలు కావు. అయినా కూడ జల్సా నిర్వాహకులు నా కొరకు వీటన్నింటిని ఏర్పాటు చేశారు.

అదే విధముగా బుద్ధ మతానికి చెందిన వారి పండితుడు, గౌరనీయుడైన యోషిదాని చికో గారు జల్సాలో పాల్గొన్నారు. మేజి చక్రవర్తి గారి తల్లి ఆ పండితుని శిష్యురాలని కూడ వారు తెల్పినారు. టోక్యోలో ఉన్నటు వంటి వారి ప్రార్థనాలయంలో మేజి చక్రవర్తి తల్లిగారి బుడీదను కూడ సమాది చేయబడింది. వారు తమ అభిప్రాయమును ఇట్లు వెల్లడించిరి. "జల్సా పరిసర వాతవరణంను చూశాక నా మనస్సుకు ఎంతో ప్రశాంతత లభించినది. అందరి రక్షణార్థం ఇక్కడ చెక్కింగ్ చేసినప్పటికి ఎలాంటి గొడవలు కావడంను నేను ఎక్కడ చూడలేదు. ఎవరు అసహనాన్ని ప్రదర్శించడంను కూడ చూడలేదు. భోజనాల నుండి ఉపన్యాసాల కార్యక్రమాలన్ని వ్యవస్థ పరంగానే ఉన్నాయి." మరల నా ప్రసంగంను గూర్చి తెల్పుచూ "నిర్ణయిత సమయానికే ప్రసంగం ప్రారంభం కావడం చాలా గొప్ప విశేషం. ధార్మిక ఉన్నత లక్షణాల బోధనలను అనుసరించే మనం ఒకరు మరొకరి హక్కులను చెల్లించగలమనే విషయాన్ని నేడు ప్రపంచానికి తెలియపర్చ వలసిన అవసరం ఎంతైన గలదు." మరల వారిట్లనిరి. "జపాన్ దేశంలో కూడ తల్లిదండ్రులు, పిల్లల బాంధవ్యంలో ఆంతర్యాలు ఏర్పాడ్డాయి. అన్ని విధాలుగా ప్రయత్నించినప్పటికి మేము ఈ అంశంలో ప్రగతిని సాధించలేక పోయాము. ఇస్లాంను గూర్చి నాకు ఎన్నడుకూడ చెడు అభిప్రాయము ఏర్పడలేదు. కాని జల్సా వాతవరణంను చూసిన తరువాత ప్రత్యేకించి అంతర్జాతీయ బైఅత్ కార్యక్రమమును తిలకించిన తరువాత ప్రపంచంలో శాంతి స్థాపనకు, సోదరభావంను, ప్రేమానురాగాలతో కూడిన ఒక నూతన సమాజాన్ని ఏర్పాటు చేయుటకు నా సహకారము మీకు అందించాలని నిర్ణయించుకున్నాను. అందుకే నేను కూడ బైఅత్ కార్యక్రమములో పాల్గొన్నాను. నేను మీ జమాఅత్ నాయకత్వాన్ని సమర్థిస్తున్నాను. ప్రపంచ శాంతి స్థాపన కోసం మీరు చేయుచున్న ప్రతి కార్యక్రమానికి నా వంతుగా సహాయం అందించుటకు నేను సిద్ధముగా ఉన్నాని ప్రమాణ పూర్తిగా తెల్పుచున్నాను." ఇక్కడ వారు బైఅత్‌లో పాల్గొన్నారు అంటే వారు బైఅత్ చేశారని అర్థం కాదు. కాని వారు ప్రపంచ శాంతిని ఆశిస్తున్నందున ఆయా కార్యక్రమములో పాల్గొని సహాయమందిస్తానని వాగ్దానం చేశారు.

అర్జెంటినా నుండి జోదిస్ అనే ఒక క్రైస్తవ మహిళ అతిథురాలు కూడ జల్సాలో పాల్గొన్నారు. ఆమె భర్త గత 10 నెలలకు పూర్వమే అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. వారు తమ అభిప్రాయమును తెల్పుచూ ఇట్లనిరి. "వృత్తి పరంగా నేను న్యాయవాదిని. జల్సా ప్రసంగాలన్నింటిలో ఖలీఫతుల్ మసీహ్ గారు జల్సా ముగింపు కార్యక్రమములో చేసిన ప్రసంగం నన్ను ఎంతగానో ప్రభావితం చేసింది. వారు తమ ప్రసంగంలో ఎంతో వివరణాత్మకముగా, ఆదర్శప్రాయముగా ప్రపంచంలో మానవ హక్కులను ఏ విధముగా స్థాపించవచ్చుననే విషయాన్ని ఇస్లాం బోధనల ద్వారా తెలియపర్చడం జరిగింది. జల్సాలో పాల్గొనడానికి ముందు నాకు కొంత మేరకు భయాందోళనలు కూడ ఉండేవి. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నప్పుడు ఏదో ఒక విధమైన అలజడి, తోపులాటలు జరుగాతయని భావించాము. కాని మీరు ఏకమయ్యే విధానం మేము ఏకమయ్యే విధానానికి పూర్తి భిన్నముగా గలదు. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ఏకమయ్యాక కూడ ప్రజలలో కేవలం ప్రేమానురాగాలు, సామరస్యత భావాలు మాత్రమే కనిపించాయి. ప్రజలు జల్సా పూర్తి అగునంత వరకు చిరునవ్వులు చిందిస్తూనే కనిపించారు. అన్నింటిని మించి జల్సాలో పాల్గొన్నందుకు ముసుసు ధరించాలనే ఒత్తిడిగాని, ధరించవలసిన అవసరం కాని నాకు కలుగలేదు. కాని నేను జల్సా ప్రారంభము నుండి ముగింపు వరకు మీ మధ్యలో నేను చాలా బాగా ఉన్నాననే అభిప్రాయమును కల్గి

యున్నాను. మీ పురుషులు, స్త్రీలు నాతో చాలా మర్యాదగా వ్యవహరించారు. ఒక విధముగా చెప్పదలచినచో మీరు నన్ను ఇతరుల కన్న ఎక్కువ అభిమానంతో చూశారని చెప్పవచ్చును."

లైబిరియా నుండి పోస్ట్ & టెలి కమ్యూనికేషన్ కు చెందిన మంత్రి వర్యులు కూపర్ డబ్ల్యూక్రువా గారు కూడ జల్సాలో పాల్గొన్నారు. వారు తమ అభిప్రాయమును తెల్పుచు ఇట్లనిరి. "జల్సా కార్యక్రమాలను ఎంత గొప్పగా సమర్పించారనగా వాటిలో ఎక్కడ కూడ నాకు ఎలాంటి లోపాలు కనిపించలేదు. జల్సా నిర్వాహణ భాగాలు అనగా అతిథులకు అహ్వానం పలకడం నుండి వంటల వరకు అన్ని శాఖలు ఒకదానితో మరొకటి అనుసంధానమై ఉన్నట్లు కనిపించింది. అన్నింటిని మించిన మరొక ప్రత్యేకత ఏమిటనగా ఈ ఏర్పాట్లన్ని స్వచ్ఛంధముగా నిర్వహించడం గొప్ప విశేషం, సేవకులందరు సోదరుల వలే కలసి మెలసి పని చేయుచున్నారు. నా జీవితంలో నేను ఇంతకు ముందు ఇలాంటి బాధ్యత గల సేవకులను ఇంత వరకు ఎన్నడు చూడలేదు. స్వచ్ఛంధ సేవకులు కూడ తమ తమ బాధ్యతల పట్ల అప్రమత్తముగానే ఉన్నారు. జల్సాలో పాల్గొన్న అతిథులు కూడ పరస్పరం ఒకరినొకరు ఆప్యాతగా పలకరించుకొను దృశ్యాలు కనివిందు చేశాయి. 39వేల మందికి కావలసిన అన్ని రకాల ఏర్పాట్లను ఎలాంటి లోటు పాట్లు లేకుండా ఇంత విశృత స్థాయిలో నిర్వహించడం నిజముగా నాకు ఆశ్చర్యమును కల్పిస్తుంది."

అదే విధముగా యురో గొవాయే నుండి ఒక మహిళ అతిథురాలు జల్సాలో పాల్గొన్నారు. వీరు అక్కడి విశ్వవిద్యాలయంలో ఓరియంటల్ స్టడీస్‌కు ప్రొఫేసర్‌గా పని చేయుచున్నారు. వారు తమ అభిప్రాయమును ఇట్లు తెల్పిరి. "నేను 30 సంవత్సరాలకు పైబడి ఇస్లాం దేశాలను, వాటి వ్యవస్థలను గూర్చి అధ్యాయనము చేయుచున్నాను. మీ జల్సాలో పాల్గొన్నందున ఇక్కడ నేను రెండు ప్రత్యేకతలను వీక్షించాను. ఈ ప్రత్యేకతలు మరెక్కడ కూడ నాకు కనిపించలేదు. మొదటి ప్రత్యేకత ఏమిటనగా, జమాఅత్ ఐక్యత మరియు ఒకే నాయకత్వం క్రింద జమాఅత్ ఐక్యతతో కొనసాగు ఉదాహరణ నేను ఎక్కడ కూడ చూడలేదు. మురబ్బియాన్‌ల నుండి అనేక శాఖలలో స్వచ్ఛంధముగా సేవలందించు వారి వరకు అనగా వంటలు వండేవారు, డ్రైవర్లు వంటి వారందరిలో ఉన్నటు వంటి ఒక ప్రత్యేకత ఏమిటనగా వారందరు తమ ఖలీఫా పట్ల ఒక అసాధారణమైన స్వచ్ఛమైన అభిమానంను కల్గి యున్నారు". ఈ ప్రామానికం మన మిత్రులకు కూడ స్పష్టముగా బహిరంగముగా కనిపిస్తుంటుంది. అసూయ పరులకు కూడ కనిపిస్తుంది. ఫలితముగా అసూయ పరులు అలజడులు సృష్టించుటకు ప్రయత్నిస్తుంటారు. కావున నేడు ఈ అలజడులను తమ తమ ఆచరణలతో, దుఆలతో ఎదుర్కొవలసిన బాధ్యత మనపై గలదు.

మరల ఇట్లనిరి. " రెండవ ప్రత్యేకత ఏమిటనగా, జమాఅత్‌లో ఎలాంటి భేదాభిప్రాయాలు కనిపించవు. అనగా వారు జన్మత అహ్మదీయులైనను లేదా నూతన అహ్మదీయులైనను, అరబ్బులైనను, అరబ్బేతరులైనను, పాకిస్తానులైనను, పాకిస్తానేతరులైనను అందరు ఒకే విధముగా ఉంటారు. మీ జమాఅత్ కూడ ఎలాంటి కుల, కుటుంబ తారతమ్యా భావాలు లేకుండా పవిత్రముగా గలదు."

ఈ ప్రత్యేకతలను మనం బహిరంగముగా కేవలం కొన్ని రోజుల వరకే ప్రదర్శించకూడదు. జీవితాంతము మనలో ఈ ప్రత్యేకతలు కొనసాగుతూనే ఉండాలి. ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు ఇచ్చినటు వంటి చివరి ఉపదేశము కూడ ఇదే. అనగా నల్లజాతి వారికి తెల్ల జాతివారిపై, తెల్లజాతి వారికి నల్లజాతి వారిపై, అరబ్బులకు అరబ్బేతరులపై అరబ్బేతరులకు అరబ్బులపై ఎలాంటి ప్రాధాన్యత లేదు. మావన దృష్ట్య అందరు సమానులే.

మరల మరాకిష్ నుండి వచ్చిన ఒక అతిథుడు జల్సాలో పాల్గొన్నారు. వీరు తత్త్వ శాస్త్రమునకు ప్రొఫేసర్‌గా పని చేయుచున్నారు. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పిరి. " జల్సా నుండి మేమొక మంచి ఆదర్శమును పొందాము. జమాఅత్‌ను నిగూఢముగా అర్థం చేసుకొనుటకు ఇదొక సువర్ణ అవకాశము. మేము ఈ అంర్జాతీయ జల్సాలో పాల్గొని జమాఅత్ యొక్క పటిష్టత గల నిర్వాహాణ వ్యవస్థలను, శాఖలను, అతిథులను సాధరముగా ఆహ్వానించడంను చూశాము. అంతేగాకా ఇస్లాం మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ప్రతీకగా నిలుచునట్టి జమాఅత్ యొక్క ఉత్తమ లక్షణాలను అధ్యాయనం చేశాము. ఈ జల్సా వలన వ్యతిరేకుల అసత్య ప్రచారముల వాస్తవికత కూడ మాకు తెలిసింది. వారు అనవసరముగా ఈ దైవ సహకారము గల జమాఅత్ పట్ల ఈర్ష్య, అసూయలను పెంచుకుంటున్నారు. అల్లాహ్‌తాలా మీ జమాఅత్ వారికి మానవ సేవ చేయుభాగ్యమును ఎల్లప్పుడు కల్పించుగాకా!. "

మరల ఘని కనాకరి నుండి అల్ హాజ్ ముహమ్మద్ వకీల్ యాతారా గారు జల్సాలో పాల్గొన్నారు. వీరు ధార్మిక విషయాలకు చెందిన ఇన్స్పెక్టర్ జనరల్ గా పని చేయుచున్నారు. వారు తమ అభిప్రాయుమును ఈ విధముగా తెల్పిరి. " జల్సా జరిగిన ఈ మూడు రోజులలో అహ్మదియ్య జమాఅత్ సభ్యుల తర్ఫీదు , శిక్షణ ఇస్లామీయ బోధనలకు అనుగుణముగా ఉండటం మరియు ఇక్కడ ఏకమైన అహ్మదీయులందరు ఇస్లామీయ సోదర భావమునకు ఒక ఉత్తమమైన అదర్శం, ఒకే తల్లి కుమారుల వలే నడుచుకోవడం, ఒకే కుటుంబానికి చెందిన వారిలా వ్యవహరించడం, అసాధారణమైన నిర్వాహాణ పటిష్టత, స్వచ్ఛంధ సేవకుల చిరునవ్వులు చిందించు ముఖము, జల్సా ప్రాంగణంలోకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా రావడం, పోవడం మనే అంశాలు నన్ను అధికముగా ప్రభావితం చేసినవి. ఒక విధముగా చెప్పదలచినచో వీరు ఆకాశ మానవులు అనే భావన కల్గింది. వీటన్నింటిని చూసిన తరువాత నేడు ప్రపంచములో ఏదైన జమాఅత్ ఇస్లాం ధర్మమమునకు ప్రాతినిథ్యం వహించదలచినచో అది అహ్మదియ్య జమాఅత్‌యే అని నిరభ్యంతరముగా చెప్పవచ్చును." మరల వారిట్లనిరి. " నేను ఇతర ముస్లిం దేశాల పర్యటనలే గాకుండా సౌది అరబ్‌కు కూడ అనేక మార్లు పర్యటణలు చేశాను. కాని ఇస్లామీయ సోదర భావం గల ఈ సమాజిక దృశ్యం నాకు ఎక్కడ కనిపించలేదని నేను వాస్తవాన్ని తెల్పుచున్నాను. 40వేల మందిని ఒకే చోట ఏకం చేయడం, నిరంతరం ఇస్లామీయ బోధనలను ప్రసంగించడం, ఎలాంటి గొడవలు, తొందరపాటు లేకుండా అల్లాహ్ తాలా ప్రవక్త అభిమానంలో ఈ మూడు రోజులు గడపడం ఇది కేవలం అహ్మదియ్య జమాఅత్ సభ్యులకే సాధ్యమని సవినయంగా తెల్పుచున్నాను."

మరల ఒక మహిళ అతిథురాలైన ఫాన్టా ఫోఫన్ ఉమర్ గారు కూడ జల్సాలో పాల్గొన్నారు. వీరు ఘనీకనాకరి విమానశ్రయంలో లెఫ్టినెంట్ కష్టమ్ అధికారిగా బాధ్యతలు అందిస్తున్నారు. వీరు బైఅత్ కూడ చేశారు, ప్రస్తుతం నూతన అహ్మదీయులు. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పినారు. "నేను అహ్మదియ్య జమాఅత్ బోధనలకు ప్రభావితురాలినై అహ్మదియ్యత్‌ను స్వీకరించినప్పటికి నేను తప్పుడు నిర్ణయుమేమైన తీసుకున్నానా? అనే భయాంధోళనలు నా మనస్సులో కలుగ సాగాయి. అందుకు గల కారణమేమనగా ఘని కనాకరిలో జమాఅత్‌కు వ్యతిరేకముగా ప్రచారం చేయడం, జమాఅత్‌ను వ్యతిరేకించడం. కాని నేడు నేను జల్సా సాలానలో పాల్గొన్నందున నేను దేవునిపై ప్రమాణం చేసి ప్రకటించు నదేమనగా, నా అనుమానాలు, అపోహలన్ని దూరమైయ్యాయి. ఒకవేళ నేడు ప్రపంచంలో ఏదేని జమాఅత్ ఇస్లాంకు ప్రాతినిథ్యం వహించటకు అర్హతగలదై యున్నచో అది కేవలం అహ్మదియ్య జమాఅత్ అని జల్సాలో పాల్గొనందున నేను ఎలుగెత్తి చాటగలను." మరల వారిట్లనిరి. " ఒకవేళ నాకు ఈ జల్సా కార్యక్రమాల వీడియోలు లభించినచో నేను నా కుటుంబ సభ్యులందరికి వీటిని చూపించి వాస్తవానికి వారికి కూడ తెలియపర్చుటకు ప్రయత్నించెదను. తద్వారా అల్లాహ్ తాలా నా కుటుంబ సభ్యులందరికి అహ్మదియ్యత్ అనగా స్వచ్ఛమైన ఇస్లాం ధర్మమును మనస్పూర్తిగా స్వీకరించు భాగ్యమును కల్పించుగాకా!" అని దుఆను కూడ యాచించినారు.

గేబోవన్‌కు చెందిన బెనీన్ కార్యాలయంలో జర్నల్ కౌన్సిల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న శాంతల్ మార్త్ ఎథాలి గారు కూడ జల్సాలో పాల్గొన్నారు. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి. " నేను ఇంతకు ముందు 50వ జల్సా సాలానలో పాల్గొన్నాను. నేడు ఇది 53వ జల్సా సాలానా. ఇందులో పాల్గొనడం కూడ నాకు చాలా ఆనందమును కల్గిస్తుంది. ఎంతో కృతజ్ఞాత భావంతో నేను ఈ జల్సాలో పాల్గొన్నాను. ఈ ఆధ్యాత్మిక వాతవరణపు అనుభూతిని గతంలో కూడ ఆస్వాదించాను. ఆ ఆధ్యాత్మిక అనుభూతినే నేడు

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
| --- | --- |

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

కూడ అందరితో పాటు నేను అస్వాదిస్తున్నాను. చిన్నలు, పెద్దలు, యువతి యువకులు, వయో వృద్దులు అందరు ప్రేమాభిమానాలతో పలుకరిస్తున్నారు. ఇక నిర్వాహణ విషయాలకు వచ్చినచో వాటిని వర్ణించుటకు నా వద్ద పదాలు లేవు. అహ్మదియ్య జమాఅత్ యొక్క స్వచ్ఛంధ సేవల వ్యవస్థ దానికదే ఒక ఉదాహరణ. ప్రతి వస్తువు అందరికి అందుబాటులోనే ఉన్నది. ప్రతి వస్తువు నాణ్యతగలది. ప్రతి ఒక్కరిలో, ప్రతి సేవకునిలో స్వచ్ఛమైన విధేయత కనిపించసాగెను. సేవా దృక్ఫథంతో నిండి యున్నారు. ఏ సేవకైన సిద్ధముగా యున్నారు. నన్ను నేను కూడ ఈ వాతవరణంలో ఒక భాగముగా భావించుకోసాగాను. ఒంటిరితనం ఎక్కడ అనిపించలేదు. ఉపన్యాసాలు కూడ ఎంతో విజ్ఞాన భరితముగా, బోధనలతో కూడినవై యుండెను. ఆతిథ్యం కూడ చాలా అద్భుతంగా ఉండెను. ప్రదర్శనశాలను వీక్షించు అవకాశము కూడ లభించినది. ప్రదర్శనలు కూడ చాలా ఆకట్టునే విధముగా గలవు. అహ్మదియ్య చరిత్రను క్షుణ్ణముగా అర్థం చేసుకొనుటకు ఇదొక చక్కటి అవకాశం. దీని ద్వారా చాలా ప్రయోజనం కల్గుతుంది. ఈ ప్రదర్శనలు ఎంతో సమాచారమును అందించుచుండెను. జమాఅత్ సేవలను గూర్చిన ఎన్నో విషయాలను ఈ ప్రదర్శనల ద్వారా ప్రేక్షకులకు తెలియజేయడం జరిగింది. ”

మరల బెనీన్ పార్లమెంట్ సభ్యులు, ఆర్థిక సంఘ ముఖ్య కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న కోమ్లన్‌పర్తిన్ గారు కూడ జల్సాలో పాల్గొన్నారు. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి. “ నేను మొదటి సారిగా అహ్మదియ్య జమాఅత్ జల్సాలో పాల్గొను చున్నాను. చాలా ప్రభావితముగా యున్నది. నేను బెనీన్ నుండి ఈ జల్సాలో పాల్గొనుటకు ప్రయాణం మొదలు పెట్టినప్పుడు ఇంత గొప్ప ఆధ్యాత్మిక సభలో పాల్గొంటున్నాను అనే భావననే నేను ఊహించలేక పోయాను. ఈ జల్సాలో అన్ని వర్గాలకు చెందిన, అన్ని స్థాయిలకు చెందిన వారు పాల్గొన్నప్పటికి కూడ నేను ఎవరి ముఖంలో అయిష్టతను, ఆనంద రహితమును చూడలేదు. పైగా నాపట్ల ప్రత్యేక శ్రద్ధను కనబర్చడం జరిగింది. నేను విమానశ్రయంలో దిగిన సమయం నుండి ఆతిథ్యం ముగింపు సమయం వరకు చిన్నల నుండి పెద్దల వరకు అందరు నాకు చాలా గొప్పగా సేవలందించారు. అందరు తమ విశ్రాంతిని వదిలి పెట్టి అతిథులకు సేవలందించుటకు తమను తాము అంకితం చేసుకున్న అనుభూతి కల్గింది.” మరల వారిట్లనిరి. “ వివిధ సాంప్రదాయాలు, వివిధ భాషలు వివిధ రంగులకు చెందిన వారు గలరు. వారందరికి ఎలాంటి పోలీస్ భద్రత లేకుండానే ఇంత పెద్ద స్థాయిలో ఎంతో క్రమశిక్షణతో, ఎలాంటి అరుపులు, తొక్కిసలాటలు, తగాదలు, గొడవలు లేకుండా ఈ జల్సాను నిర్వహించారు? అనే విషయం నాకు అర్థం కావడం లేదు. ఇంత పెద్ద సంఖ్యలో పాల్గొన్నప్పటికి ఎందుకు గొడవలు జరుగలేదు? అనే విషయంను గూర్చి నేను ఇంకా ఆలోచిస్తూనే ఉన్నాను. బహుశా మీ శ్రమ మరియు అహ్మదియ్య జమాఅత్‌కు అల్లాహ్ తాలా సహాయ సహకారములు ఉన్నందునే ఇలా సాధ్యమనే ఆలోచనలు నాకు కలుగసాగాయి.” మరల వారు నా ఉపన్యాసంను గూర్చి మాట్లాడుతూ “ ఖలీఫాగారి ఉపన్యాసం అంతర్జాతీయ శాంతి భద్రతలకు చాలా ముఖ్యం. ప్రదర్శన శాలలు కూడ చాలా ఆకట్టుకొను విధముగా యున్నవి. వాటిలో అహ్మదియ్య జమాఅత్ చరిత్రను పేర్కొనడం జరిగింది. అహ్మదియ్య అమరులను గూర్చి విని నా హృదయం చాలా బాదపడింది. జమాఅత్‌ను గూర్చిన అనేక విషయాలు తెలుసుకొనుటకు గొప్ప అవకాశం లభించింది. ”

అదే విధముగా గేబవన్‌కు చెందిన మాజి ప్రధాన మంత్రులు, పార్లమెంట్ సభ్యులైన పావొల్ బీవోగే గారు కూడ జల్సాలో పాల్గొన్నారు. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పినారు. “ సుమారు వంద దేశాల నుండి వేల సంఖ్యలో అహ్మదీయులు ఇక్కడ ఏకమవడం నిజానికి నాకొక క్రొత్త అనుభూతి నిచ్చింది. వారందరి అవసరాలను తీర్చుటకు స్వచ్ఛంధ సేవకులు రాత్రింభవళ్ళు శ్రమించడం కూడ నాకు ఆశ్చర్యమును కల్గించింది. పిల్లలు, పెద్దలు, మహిళలు, పురుషులు అందరు ఇతరులకు సేవలందించుటకు ఎల్లవేళల సిద్ధముగా ఉండేవారు. ఎలాంటి అసంఘీక కార్యక్రమాలు జరుగలేదు. జల్సా సమయంలో చేసిన ఉపన్యాసాలు, ప్రసంగాల ద్వారా నాకు ఇస్లాంను గూర్చి ప్రత్యేకించి అహ్మదియ్యత్‌ను గూర్చి అనేక విషయాలు తెలిసినాయి. మా దేశమైన గేబూన్‌లో అహ్మదియ్య జమాఅత్ కొద్ది సంవత్సరాల క్రితమే స్థాపించబడింది. నేను అహ్మదీయులను కూడ ఇతర ముసల్మానుల వలే భావించే వాడిని. కాని జల్సాలో పాల్గొనాలని నన్ను ఆహ్వానించి నప్పుడు వీరు ఎలాంటి వారో తెలుసుకోవాలనే ఉద్ధేశంతో ఈ జల్సాలో పాల్గొన్నాను. అహ్మదీయుల ఇస్లాం కూడ ప్రపంచ శాంతిని నాశనం చేసే విధముగా, టీ.విలలో చూపించిన ట్లు ఉంటుందా? అనే ఆలోచన కల్గింది. కాని నేను ఇక్కడికి వచ్చి జల్సా కార్యక్రమాలను చూసిన తరువాత చాలా ప్రభావితుడినైనాను. మీరు చాలా కష్టపడేవారని అర్థమైంది. మీదే స్వచ్ఛమైన ఇస్లాం. నేటి ప్రపంచానికి ఇలాంటి ఇస్లామే చాలా అవసరమున్నది. నా దేశానికి కూడ ఇలాంటి ఇస్లాం యొక్క అవసరమున్నది.”

మరల గేబూన్ నుండే హోం మంత్రిత్వ శాఖలో క్యాబినెట్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న పాసుదాలు బా ఒదుంకా గారు జల్సాలో పాల్గొని తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పినారు. “ జల్సా వాతవరణం చాలా గొప్పగా గలదు. ఆధ్యాత్మికతతో నిండి యున్నది. ఈ దృశ్యమును ఎన్నడు మరచిపోలేము. జల్సా నిర్వాహణ ఏర్పాట్లు కూడ చాలా గొప్పగా ఉన్నవి. ఒక గొలుసు వలే చిన్నలు పెద్దలు అందరు అనుసంధానించ బడ్డారు. కలసి మెలసి పనులు చేయుచున్నారు. అహ్మదియ్య జమాఅత్ జల్సాలో పాల్గొనడం వలన ఇక్కడి వారు పవిత్ర ఖుర్ఆన్ మరియు బైబిల్ బోధనలకు అనుగుణముగా ఆచరణాత్మక ఉదాహరణలను తిలకించాను. అందరు ఒకే కుటుంబీకులుగా ఉండసాగిరి.” అదే విధముగా మరల వారు నా ఉపన్యాసమును గూర్చి మాట్లాడుతూ ఇట్లనిరి. “ ఖలీఫాగారి ప్రసంగాలకు నేను ఎంతో ప్రభావితుడిని అయ్యాను. జల్సాలో పాల్గొనడం వలన ఇస్లాంను గూర్చిన అనేక విషయాలను నేను తెలుసుకో గలిగాను. వాస్తవానికి నేను ముస్లింను కాను, అయినా కూడ నేను ఒక ముస్లింగానే నాకు నేను భావించుకుంటున్నాను. అదే విధముగా జల్సా మధ్యలో అనేక స్టాల్స్‌ను, ప్రదర్శన శాలను తిలకించు అవకాశం లభించింది. వాటి ద్వారా కూడ నాకు అనే విషయాలను గూర్చి అవగాహన పెరిగింది. ”

మరల సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ అధ్యక్షుల సలహదారుడు హీరి అలీ గోనిసా గారు కూడ జల్సాలో పాల్గొని తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించారు. “ జల్సా నిర్వాహణ ఏర్పాట్లన్నియు చాలా గొప్పగా యున్నవి. అహ్మదియ్య జమాఅత్ సేవకులలో చిన్నలు, పెద్దలు, స్త్రీలు, పురుషులు, వృద్ధులు మొదలగు వారు ఉండడం చాలా విశేషం. వీరందరు వివిధ జీవనోపాధిని కల్గి యున్నవారు. వారందరు ఏర్పాట్లన్ని సక్రమముగా నిర్వహిస్తూ తమ ఖలీఫా పట్ల విధేయతను ఉదాహరణగా ప్రదర్శించారు. ప్రపంచములో సోదరభావం నెలకొలపాలన్నదే అహ్మదియ్య జమాఅత్ ముఖ్యోద్ధేశం. ఇందుకై జమాఅత్ సభ్యులు రాత్రింభవళ్ళు కృషి చేయుచున్నారు. ప్రపంచంలో గల ఇతర సంస్థలలో ఈ స్వచ్ఛత మనకు కనిపించదు. మీరు ఇస్లాం ఉన్నతమైన బోధనలను వ్యాపింప జేయుచున్నారు. అవి ప్రజల హృదయాలపై ప్రభావంను చూపుతున్నాయి. అహ్మదియ్య జమాఅత్‌ను గూర్చి చెడుగా మాట్లాడే వారి బోధనలు, అభిమానంలు భిన్నముగా ఉన్నాయి. మూర్ఖత్వం వలన లేదా అజ్ఞానం వలనో వారు అలా అహ్మదియ్య జమాఅత్‌ను గూర్చి చెడుగా మాట్లాడు తున్నారు. ఈ సందర్భముగా నేను నా తరుపున మరియు ఈ దేశ ప్రజల తరుపున ఇంత విజయవంతమైన జల్సా నిర్వాహణపై మీ అందరికి శుభాకాంక్షాలు తెల్పుచున్నాను. అంతేగాకుండా మా దేశంలో కూడ ఈ బోధనలను, అభిమానంను వ్యాపింపజేయగలరని మిమ్ములను కోరు కుంటున్నాను. మా దేశం ఎన్నో సంవత్సరాల అంతర్గత యుద్ధాల తరువాత కొన్ని సంవత్సరాల నుండే ప్రశాంతతను కల్గియున్నది. ఈ బోధనల వలన దేశంలో ఒక సుస్థిరమైన శాంతి భద్రతలను శాశ్వతముగా నెలకొల్ప వచ్చును.

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | “మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు.” (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag (A.P)*

| ఇమామ్ వాఖ్యములు | **“ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు”** **(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*


ఈ జల్సా వాతవరణంను నేను ఎన్నటికి మరవలేను. ప్రతి సంవత్సరం నిర్వహించబడే జల్సాలో పాల్గొని నా ఆధ్యాత్మిక దాహంను తీర్చుకోవలెనేది నా ఆకాంక్ష. ఇందు కొరకు నేను ప్రార్థనలు కూడ చేయు చున్నాను." మరల వారిట్లనిరి. " నేను మా దేశానికి వెళ్ళిన తరువాత ఈ సందేశమును ఇతరులకు కూడ అందించెదను. మీరు ఆచరించునదే స్వచ్ఛమైన ఇస్లాం ధర్మము. అంతర్జాతీయ బైఅత్ కార్యక్రమము నన్ను చాలా ప్రభావితం చేసింది. నేను అహ్మదీయుడిని కాను. అయినా కూడ ఖలీఫా గారు బైఅత్ తీసుకొను చునప్పుడు సాధ్యమైనంత మేరకు ఈ జమాఅత్ అభివృద్ధికి మా దేశంలో సమాయ సహకారములు అందించాలని నాలో నేనే ప్రతిజ్ఞ చేసుకున్నాను. ఖలీఫా గారితో నేను భేటి అయ్యాను. వారు నాతో ఇకపై నన్ను మీ సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ సంస్థకు రాయబారిగా భావించండి అని కూడ తెల్పినారు."

అదే విధముగా పేరాగోయే నుండి ధర్మాధాయ సహాయ మంత్రులైన ఫెర్నాండో గ్రీఫిత్ గారు జల్సాలో పాల్గొని తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పిరి. " అహ్మదియ్య జమాఅత్‌ను గూర్చి తెలుసుకున్నందుకు నాకు చాలా సంతోషం కల్గింది. అసంఖ్యాక సభ్యులు స్వచ్ఛంధముగా సేవ చేయడంను చూసి ముగ్ధుడినైయ్యాను. అందరు విడి విడి శాఖలలో ఉన్నప్పటికి ఒక లక్ష్య సాధన కోసం కలసి పని చేయుచున్నారు. మీ జమాఅత్ నుండి పేరాగోయే దేశం అనేక విషయాలను నేర్చుకోవచ్చునని నేను భావిస్తున్నాను." మరల వారు నా ఉపన్యాసంను గూర్చి మాట్లాడుచూ " ఖలీపా గారు పిల్లల విద్యాబుద్ధుల అంశంపై చాలా శ్రద్ధను కనబర్చారు. అంతేగాకుండా బంధువు మిత్రులతో చక్కగా వ్యవహరించాలని గట్టిగా బోధించారు. " అని తెల్పినారు. మహిళలు, పిల్లలను గూర్చి నేను చేసిన ప్రసంగం వారికి చాలా బాగా నచ్చింది. మరల ఇతర ఏర్పాట్లను గూర్చి మాట్లాడుతూ " తాత్కాలిక ఏర్పాట్లే అయినప్పటికి ఎంతో గొప్పగా చేశారు" అని కొనియాడారు.

అద్దార్ సాఫిన్ అను మరొక అతిథి మాస్కొ నుండి జల్సాలో పాల్గొన్నారు. వారు తమ అభిప్రాయమును వెల్లడిస్తూ " మేమందరం ఒకే కుటుంబానికి చెందినవారము. మేము మొదటి సారిగా జల్సా సాలానాలో పాల్గొనుటకు మాస్కో నుండి ఇక్కడి వచ్చాము. మాకు జల్సా సాలాన చాలా నచ్చినది. రాబోవు చాలా కాలం వరకు మేము ఈ స్మృతులను గుర్తుంచు కుంటాము. మా స్నేహితులకు కూడ ఈ అనుభూతులను గూర్చి వివరించెదము. ఏర్పాట్లన్ని చాలా బాగున్నాయి. సేవకుల సేవలు ఎంతో అద్భుతం. వారు ఎంతో ఉన్నతముగా వ్యవహరించేవారు. ఎల్లప్పుడు చిరునవ్వు చిందించే ముఖాలతో సహాయం అందించుటకు సిద్ధముగా ఉండేవారు. చిన్న పిల్లలు కూడ అంత చక్కగా సేవలు చేయడం చూసి చాలా ఆనందం వేసింది. అన్ని చోట్ల మీరు మా వారే అనే భావన కల్గునట్లుగా మాకు సేవలందించారు.

మరల బ్రెజిల్ నుండి వచ్చిన అతిథి మోరో హెన్రీఖ్ గారు జల్సాలో పాల్గొన్నారు. వీరు పెట్రో పోలిస్ నగర కౌన్సిల్‌కు అధ్యక్షులు. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పినారు. " ఇంత వైభవోపేతమైన ఇస్లామీయా వార్షిక బహిరంగ సభలో మా బ్రెజిల్ దేశ ప్రతినిధిగా పాల్గొన్నందుకు నాకు చాలా ఆనందం కల్గుతుంది. వర్తమాన ఖలీఫా గారి ప్రసంగాలన్నియు స్వచ్ఛమైన ఇస్లాం బోధనలకు ప్రతీకగా నిలిచాయి. వారు పలుకులు హృదయాలను ప్రభావితం చేస్తాయి. జల్సా మూడు రోజులు నేను ఆధ్యాత్మిక వాతవరణంలోనే గడిపాను. ఈ మూడు రోజులలో ఎప్పుడు కూడ అలసి పోయినట్లు గాని, విసుగు చెందినట్లు గాని అనిపించలేదు. జల్సా ప్రాంగణంలో నమాజ్ సల్పునప్పుడు ఒకరి పిలుపై కూర్చోవడం, నిలబడడం వంటి అసాధారణ దృశ్యాలను చూసి నేను ఆశ్చర్యపోయాను." వీరు ముసల్మానులు కారు, అయినా కూడ మన కార్యక్రమాలన్నింటిని శ్రద్ధతో పరిశీలించేవారు. మరల వారిట్లనిరి. "ఇక్కడ చెప్పుకోదగ్గ మరియు నన్ను అధికముగా ప్రభావితం చేసిన విషయం, దానిని నేను వ్యక్త పర్చకుండా ఉండలేని విషయమేమనగా వర్తమాన ఖలీఫా గారు ఏ చోటుకు వచ్చినను అక్కడున్న వేలాది సమూహం ఒక్కసారిగా నిశబ్దంను పాటిస్తుంది. ఎవరిని ఉద్దేశించి ఏమి చెప్పవలసిన అవసరమే కలుగదు. తద్వారా కేవలం వ్యవస్థలోనే గాకుండా ప్రజలందరి గుండెలలో తమ ఖలీఫా పట్ల అమితమైన గౌరవాభిమానాలు గలవని చెప్పవచ్చును. ఈ స్మృతులతో నేను తిరిగి వెళుచున్నాను. వాస్తవానికి అహ్మదియ్యత్‌యే స్వచ్ఛమైన ఇస్లాం అనే నా భావాలన్నింటిని నేను నా ప్రాంతములో, మా కౌన్సిల్‌లో వ్యక్తపర్చుటకు అన్ని విధాలుగా ప్రయత్నించెదను. "అని తెల్పిరి.

మరల ఎక్వా డోర్ నుండి వచ్చిన ఉర్లి మిస్‌యాస్ అనే భిషఫ్ గారు కూడ జల్సాలో పాల్గొన్నారు. వారు తమ అభిప్రాయాలను తెల్పితూ ఇలా అన్నారు. " జల్సా ఏర్పాట్లన్నియు చాలా బాగున్నాయి. నా అభిరుచికి భిన్నమైనప్పటికి భోజనం నాకు చాలా రుచించింది. జల్సా వాతావరణం ఒక పెద్ద ఉమ్మడి కుటుంబపు విందును తలపించినది. అందులో పరులంటూ ఎవరు లేరు. ఒకరితో మరొకరికి ఎలాంటి పరిచయం లేనప్పటికి పరులనే భావన కలుగకపోవడమే గాకుండా మనశ్శాంతి కూడ చేకూరింది. మన అభిప్రాయాలను మార్చివేయుటకు కావలసినన్ని అభిరుచులు ఖలీఫా గారి ప్రసంగంలో గలవు. వారు తమ ప్రసంగంలో ఏ జాతినుద్దేశించి గాని, ఏ మతాన్ని ఉద్దేశించి గాని ప్రతికూలముగా సంభాషించక పోవడం నన్ను ఎంతోగానె అబ్బురపర్చింది. వారు కేవలం స్వచ్ఛమైన ఇస్లాంను గూర్చి, దాని బోధనలను గూర్చి ప్రసంగించుటకే అధిక ప్రాధాన్యతను కనబర్చినారు. జమాఅత్ ఇమాం గారు ఒక హదీస్‌ను గూర్చి కూడ ప్రస్తావించడం జరిగింది. అందులో ప్రళయ దినమున అల్లాహ్ తాలా తన దాసులతో నేను ఆకలితో ఉండగా మీరు నాకు అన్నం పెట్టలేదు, అదే విధముగా దాహంతో మరియు నగ్నంగా ఉండగా మీరు మంచి నీళ్ళు మరియు దుస్తువులు నాకు ఇవ్వలేదు అని అడుగునని గలదు. ఇదే విషయం బైబిల్‌లో కూడ గలదు. కావున నా మనస్సుపై ఈ విషయం చాలా ప్రభావంను చూపినది. అప్పుడు ఈ బోధనలన్ని ఏకేశ్వరుడైన ఆ దైవం నుండే వెలువడినాయనే విషయాన్ని నేను గ్రహించాను. ఏ దైవం నుండి ఈ బోధనలు పంపబడ్డాయో ఆ దైవమే ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కూడ అవతరింప జేసాడనే వాస్తవాన్ని ఇతరులు కూడ గుర్తించాలి. వారందరు ఇస్లాం యొక్క స్వచ్ఛమైన బోధనలకు అనుసారముగా ఆచరించు వారు కావలెను. ఈ జల్సాలో పాల్గొనుటకై నేను ఇంటి నుండి బయలుదేరునప్పుడు నా దృష్టిలో ఇస్లాం ఒక ధర్మము తప్ప మరే ప్రాముఖ్యత లేనిది అనే భావన ఉండేది. కాని ఇక్కడికి వచ్చినాక తెలిసిన విషయమేమనగా ఇస్లాం కేవలం ఒక ధర్మమమే కాకుండా ఒక గొప్ప సోదరభావం గల ధర్మము, ఒక కుటుంబం, ఒక వంశం అని తెలుసుకున్నాను. ఇస్లాం ధర్మము స్థాపించినటు వంటి సోదరభావంను, మీరు మీ ధర్మము కొరకు చేయు సహసాలు, త్యాగాలను చూసి నేను చాలా ముగ్ధుడినైపోయాను." మరల వారు అంతర్జాతీయ బైఅత్ కార్యక్రమమును గూర్చి మాట్లాడుచూ ఇట్లనిరి. " ముందుగా నేను ఈ కార్యక్రమమును ఇక్కడ పాల్గొన్న వారు తప్పకుండా చేయవలసిన ఒక కార్యక్రమము అని భావించాను. కాని బైఅత్ చేయడం ప్రారంభం కాగానే వెనుక ఉన్నవారు నా భుజంపై చేయి వేసారు, నేను కూడ నా ముందు ఉన్నటు వంటి వ్యక్తి భుజముపై చేయి పెట్టినాను. అప్పుడు ఒక విద్యుత్ లాంటి ఒక శక్తి జల్సాలో పాల్గొన్న వారందరిలో నుండి ప్రయాణిస్తున్న భావన నాలో కదిలింది. ఈ బైఅత్ కార్యక్రమము తరువాత అహ్మదీయులందరు తమను తాము ఒక నూతన వ్యక్తులుగా భావించుకున్న భావనను కూడ నేను పరిశీలించాను. ఒక విధముగా వారికి ఒక నూతన జీవితం లభించినట్లుగా వారు ఆనందపడసాగిరి. ఈ జల్సాలో పాల్గొను అవకాశం కల్పించిన వారందరికి, ఇస్లాం యొక్క స్వచ్ఛమైన బోధనలను పరిచయం చేసిన వారందరికి నేను మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెల్పుచున్నాను.



కొందరు వ్యక్తులు చేస్తున్న తప్పిదాల వలన మనం ఇస్లాం ధర్మము మొత్తాన్ని నిందించడం సరికాదనే విషయం ఇప్పుడు నాకు అర్థమైంది.” వారొక విషయాన్ని గూర్చి సూచన చేశారు. ఆ విషయాన్ని నేను అనువాదికుల భాగమునకు తెలియజేయుచున్నాను. ఆ లోపమును ఎం.టి.ఏ వారు సరిదిద్దుకోవాలి. వారు స్పేయినీస్ అనువాదంను గూర్చి తెలిపారు, స్పేయినీస్ అనువాదంను కేవలం కుర్చీలు ఉన్నంత వరకే ఏర్పాటు చేశారు. ఒకవేళ ఎవరైన వ్యక్తి కుర్చీలలో కూడ మరొక చోట కూర్చున్నచో దాని రేంజ్ సరిపోయేది కాదు. అనువాదం మరియు మాటలు ఏమి వినిపించేవి కావు. స్పెయినీస్ భాష అనువాదపు రేంజ్‌ను మరి కొంత మేరకు పెంచాలి. కేవలం స్పేయినీస్‌యే కాకుండ ఇతర అనువాదికులు కూడ తమ తమ రేంజ్‌లను పరిశీలించుకోవాలి. అలాంటి అతిథుల ద్వార మనకు మన లోపాలు కూడ తెలుస్తాయి.

అదే విధముగా సెల్వేనియా నుండి బర్‌బరా హొచేవార్ గారు వచ్చారు. వీరు క్రైస్తవ ధర్మపు ప్రొఫేసర్. వారు తమ అభిప్రాయమును ఇట్లు తెల్పిరి. “ అమ్మదియ్య జమాఅత్ ప్రవేశ పెట్టునట్టి ఇస్లాం ధర్మమును నేను ఎక్కడ చూడలేదు. జల్సాను తిలకించిన తరువాత నేనొక నూతన ఇస్లాం ధర్మమును చూస్తున్నాను. మీరు నిర్వహించిన ఈ జల్సా ఏర్పాట్లన్నియు చాలా బాగున్నాయి. ఎలాంటి సమస్య లేదు, ఎలాంటి తగాదులు లేవు, ఎలాంటి చెడు వాతవరణం లేదు. ఈ పరిస్థితులను చూసి నేను చాలా ప్రభావితురాలినైయ్యాను. ఏసు క్రీస్తును గూర్చి అహ్మదియ్య జమాఅత్ యొక్క సిద్ధాంతాము అనగా సిలువపై జరిగిన ఘటన, వారి ప్రస్థానం, ఆ తరువాత మరణం వంటివి చాలా నమ్మదగినవి, చరిత్రకు వాస్తవానికి చాలా దగ్గరగా ఉన్నట్లు తెలుస్తుంది.

అదే విధముగా బూ సేనియా నుండి ఒక ప్రభుత్వ ఉద్యోగ కుటుంబం కూడ జల్సాలో పాల్గొన్నారు. ఈ కుటుంబ పెద్దగారైన సేనాయిజ్ బేజిక్ గారు పార్లమెంట్ సభ్యులు. వారు తమ అఅభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి. “ ముందుగా ఒక ప్రశాంతమైన, ప్రేమాభిమానాలతో విలసిల్లే వాతవరణంలో నా కుటుంబానికి కొన్ని రోజుల పాటు బస చేయు అవకాశం కల్పించినటు వంటి అహ్మదియ్య జమాఅత్ వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెల్పుకొంటున్నాను. జల్సా సాలానా యు.కే లో పాల్గొనడం ఇదే మాకు మొదటిసారి. ఈ జల్సా సౌందర్యము, నిర్వాహణ ఏర్పాట్లను గూర్చి, గొప్పతనంను గూర్చి తెల్పుటకు నాకు పదాలు దొరకడం లేదు. నిర్వాహకులు ప్రతి చిన్న విషయమును పట్ల ఒక ప్రత్యేక శ్రద్ధ చూపినారు. ప్రతి సేవకుడు చిరునవ్వు చిందిస్తూ తమ తమ బాధ్యతలను నిర్వహించినాడు. హ్యూమానిటి ఫస్ట్ ప్రదర్శన శాలలో నాకు తెలిసిన విషయమేమనగా ఈ సంస్థ ప్రారంభానికి గల కారణం నా దేశమేనని తెలిసింది. ఎందుకనగా అక్కడ జరిగిన యుద్ధ సమయంలో అహ్మదియ్య జమాఅత్ మా దేశ వాసులకు ఎంతో సేవ చేసింది. నేటికి చేయుచున్నది. వీటన్నింటని వీడినచో నన్ను నా కుటుంబాన్ని అధికముగా ప్రభావితం చేసిన విషయమేమనగా ఖలీఫా గారితో చాలా మంచి భేటి జరిగింది.” నాతో భేటి జరిగిన విషయాన్ని గూర్చి చెప్పడం జరిగింది. మరల వారిట్లనిరి. “ నేడు నేను చేయు బహిరంగ ప్రకటన ఏమిటనగా ఇకపై నా నుండి నేను జీవించినంత కాలం వరకు ఈ స్నేహ బంధంను, సత్సంబంధాలను కొనసాగించడం జరుగును. అదే విధముగా బూసేనియాలో మరియు ఇతర దేశాలలో ఈ జమాఅత్ ఏ విధమైన సహాయ సహకారములందించ వలసి వచ్చినను నేను అందరి కన్న ముందుంటాను. ”

మరల సెలోవీనియా నుండి వచ్చిన అతిథులు మౌఆనిన్‌సీనా నోవిచ్ గారు జల్సాలో పాల్గొన్నారు. వీరు ఒక రచయిత. జన్మత ముస్లిమే అయినప్పటికి వారికి ఎన్నడు ఇస్లాంపై ఎలాంటి ఆసక్తి ఉండేది కాదు. కేవలం పేరుకే ముస్లింగా ఉండేవారు. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పిరి. “ గత రెండు సంవత్సరాలుగా నేను ఇస్లాంను గూర్చి అధ్యాయం చేయడం ప్రారంభించాను. అదే విధముగా నమాజ్ సలుపడం కూడ ప్రారంభించాను. కాని ఏనాడు కూడ ఏ ఇమాం వెనుకాల నమాజ్ సలుపలేదు. కాని జల్సాలో పాల్గొన్నాక సామూహికముగా నమాజ్ సల్పునప్పుడు కలుగు అనుభూతి అసాధారణమైన అనుభూతియే అని చెప్పవచ్చును. గత రెండు సంవత్సరాలుగా నేను ఇస్లాంపై ఆసక్తి పెంచినప్పటి నుండి నేను ఏ ఇస్లామీయ వ్యవస్థను గాని ఏ ధార్మిక సమావేశాలలో గాని పాల్గొనలేదు. పైగా నా స్వీయ వివేకంతో, ఆలోచనలతో ఇస్లాంను అర్థం చేసుకొనుటకు ప్రయత్నించాను. అలా మొత్తానికి నాకు అహ్మదియ్యత్‌ను గూర్చి సందేశం అందినప్పుడు ఇస్లాంను గూర్చి నేను అర్థం చేసుకున్న బోధనలే అహ్మదియ్య జమాఅత్ బోధనలు అని గ్రహించాను. అనగా ప్రతి ఒక్కటి మానవ స్వభావికంనకు అనుగుణముగా గలదు.” మరల వారు ఇట్లనిరి. “ అహ్మదీయులు చెప్పినదే చేసి చూపుతారు. ” కావున వారి ఈ వాక్కు మనకోసం ఒక పెద్ద చాలెంజ్ వంటింది. మనం ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా మన వాక్కులు మన ఆచరణలు రెండు ఒకే విధముగా ఉండవలెను. మనం చెప్పిన విషయాన్నే ఆచరించి చూపాలి.

మరల రష్యా నుండి వచ్చిన అతిథి ఇజ్జత్ గారు కూడ జల్సాలో పాల్గొన్నారు. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పినారు. “ నేను మొదటి సారిగా జల్సాలో పాల్గొనుచున్నాను. మా తాతా గారు నన్ను ఈ జల్సాలో పాల్గొనాలని ప్రత్సోహించేవారు.” ఈ సంవత్సరము వారి తాతా గారు వారితో ఒకవేళ అహ్మదీయులు నిన్ను ఆహ్వానించుచున్నచో వారి జల్సాలో పాల్గొనుటకు వెళ్ళుము అని వారికి సూచించిరి. మరల వారిట్లనిరి. “ న్యాయమేమనగా నేను అహ్మదీయులను చూసినప్పుడు చాలా ఆశ్చర్యపోయాను. జల్సాలో పాల్గొన్న ప్రతి అహ్మదీయులు చిరునవ్వుతో ఇతరులను పలుకరించేవారు. ఎల్లప్పుడు సహాయ మందించుటకు సిద్ధముగా ఉండేవారు. ప్రతి కష్టములో మంచి సలహాను ఇచ్చేవారు. ”

అదే విధముగా హాలెండ్ నుండి కూడ ఒక బృందం జల్సాలో పాల్గొన్నది. వారిలో ఫాన్ బొంబల్ గారు ఒకరు, వీరు మాజి పార్లమెంట్ సభ్యులు. అదే విధముగా మరొక అనుభవజ్ఞురాలైన మనస్థత్వ శాస్త్ర నైపుణ్యురాలు కూడ ఈ బృంద సభ్యులలో ఒకరు. వారు ఇట్లనిరి. “ జమాఅత్ గూర్చి నాకు చాలా బాగా తెలుసు. గతంలో కూడ జల్సాలో పాల్గొన్నాను. అయినా కూడ ఈ సంవత్సరం కూడ జల్సా ఏర్పాట్లన్నియు చాలా ఆకట్టుకునేలా ఉన్నాయి. స్వచ్ఛంధ సభ్యులు ఏవిధముగా ఇంత పటిష్టముగా వారు తమ బాధ్యతలను నిర్వహిస్తున్నారనే వాస్తవాన్ని తెలుసుకోవటంలో నేను ఇంకా విఫలమవుతూనే ఉన్నాను. ”

ఈరాని వంశానికి చెందిన మిస్ నికీతా గారు కూడ జల్సాలో పాల్గొన్నారు. వారు కూడ ఏర్పాట్లను చూసి చాలా ఆశ్చర్యపోయారు. జమాఅత్ అహ్మదియ్య ఇంత మొత్తంలో స్థలం ఏ విధముగా సేకరించినది, ఏ విధముగా ఈ ఏర్పాట్లని చేయుచున్నారు అనే విషయంలో ఇంకా సందిగ్ధంలోనే ఉంది. వారికి హజ్రత్ సల్మాన్ ఫారిసి(రజి)ను గూర్చి ప్రస్తావించి నచ్చజెప్పడం జరిగింది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణను గూర్చి కూడ సంభాషించడం జరిగింది. మొత్తానికి ఆమే చాలా ప్రభావితురాలైంది. ఒక మంచి అభిప్రాయమును ఏర్పర్చుకున్నది.

అదే విధముగా ఇటలీ నుండి వాస్కో గారు కూడ జల్సాలో పాల్గొనుటకు వచ్చారు. వీరు నప్లెస్ విశ్వవిద్యాలయంలో ఇస్లామీయ ఫిక్హా మరియు ధర్మశాస్త్రము అనే అంశంనకు చెందిన ప్రొఫేసర్. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పినారు. “ జల్సా సాలానా నా దృష్టిలో చాలా విజయవంతమైనది. నేను జమాఅత్ అహ్మదియ్య ఇమాం గారి జల్సా ముగింపు ప్రసంగంను విన్నాను. నాకు చాలా నచ్చినది. ప్రత్యేకించి ఖలీఫా గారు కుటుంబం గూర్చి, పిల్లల హక్కులను గూర్చి, మహిళల హక్కులను గూర్చి ప్రసంగించడం జరిగింది. నేను అంతర్జాతీయ బైఅత్ కార్యక్రమములో కూడ పాల్గొన్నాను. ఆ కార్యక్రమములో నేను చాలా భావోద్వేగమునకు గురయ్యాను.”

మరల ఇటలీ నుండే మిడలేనా గారు జల్సాలో పాల్గొన్నారు. వీరు వెటికన్ నగరంలోని ఇస్లామీయ- అరబి విశ్వవిద్యాలయం నుండి పి. ఎచ్‌డి పట్టాను పొందినారు. వారు తమ అభిప్రాయమును ఇట్లు తెల్పినారు. “జల్సా సాలాన చాలా అద్భుతముగా ఉంది. మనోరంజకముగా గలదు. శాంతియుతముగా, ప్రేమతో నిండి యుండెను. ఏర్పాట్లన్ని చాలా గొప్పవిగా ఉండెను. ఉపన్యాసాలు కూడ చాలా ఆసక్తిని కల్గించాయి. కేవలం అహ్మదీయులకే కాకుండా అతిథులందరి విజ్ఞానంను పెంచునట్లు గలవు. ప్రత్యేకించి అహ్మదియ్యత్ మరియు ఇస్లాంను గూర్చిన అవగాహనను పెంచునట్లు గలవు. మొత్తానికి చాలా గొప్పగా నిర్వహించడం జరిగింది.”

మరల ఫ్రాన్స్‌లో మినిస్ట్రి ఆఫ్ జస్టిస్‌లో పని చేయుచున్న జవాద్ బోలా మిల్ గారు కూడ జల్సాలో పాల్గొన్నారు. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పినారు. “ నేను మొదటి సారిగా జల్సా సాలానాలో పాల్గొన్నాను. మీ జమాఅత్‌ను గూర్చి ఇంతగా అర్థం చేసుకొను అవకాశం లభించినందుకు నేను చాలా అదృష్టవంతుడిని. జల్సా రోజులలో ఐఎఎఈ మరియు హ్యూమానిటి ఫస్ట్ వారు నిర్వహించిన ప్రదర్శన శాలలను కూడ చూశాను. మీ జమాఅత్ నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి చాలా ముచ్చటేసింది. ఎలాంటి కులమత, జాతి రంగు వంటి భేదాభావాలు లేకుండా మానవ సమాజ సేవ చేయడాన్నే నిజమైన ధర్మము అంటారు. సెక్యూరిటి ఏర్పాట్లు మరియు ఇతర ఏర్పాట్లను కూడ పరిశీలించడం జరిగింది. అన్ని చాలా బాగున్నాయి. ప్రతి విభాగంలో చాలా గొప్ప అనుభ వజ్ఞులు గలరు.”

స్పేయిన్ బృందంలో జురీస్ట్ మతానికి చెందిన సుజాన మురాల్ అనే అతిథి జల్సాలో పాల్గొన్నారు. వృత్తి రీత్యా వారు న్యాయవాదులు. వారు తమ అభిప్రాయమును తెలియపర్చుతూ ఇట్లనిరి. " అందరిని ప్రేమించు- ఎవ్వరిని ద్వేషించకు " అనే నినాదం పూర్తి స్థాయిలో ఈ జల్సా సమూహానికి నిదర్శనముగా నిలిచిందని నేను భావిస్తున్నాను. అనేక జాతులకు చెందిన వారందరు ఏకమవ్వడంను నేను చూశాను. ఈ ధర్మమము ప్రపంచములో శాంతి భద్రతల స్థాపన మరియు అన్యాయంపై పోరాటం చేయుటకు ఎల్లప్పుడు ముందుండాలి. ఈ రెండు మూడు రోజుల అనుభూతులు నిస్సందేహముగా నా మదిలో చాలా కాలం నిలిచి పోవును. ఈ జ్ఞాపకాలను నేను ఎన్నడు మరవలేను."

బ్రెజిల్ నుండి డాన్ ఫ్రాన్స్‌కో గారు జల్సాలో పాల్గొన్నారు. వారు క్రైస్తవ ధర్మానికి చెందినవారు. వార్త పత్రికలు మరియు రేడియో స్టేషన్ల యాజమాన్యులు. రాజ వంశానికి చెందిన వారు. వారు తమ అభిప్రాయమును ఇట్లు తెల్పిరి. " ధార్మిక సమావేశాలకు హాజరవు తుంటాను. కాని ఇక్కడి చూసిన విధముగా మరెక్కడ కూడ ఇంత చక్కటి ఏర్పాట్లను నేను చూడలేదు. అనేక విషయాలను నేర్చుకునే అవకాశం లభించింది. నాలో ఒక మార్పుకు కూడ శ్రీకారం చుట్టుకున్నాను. భారత దేశంలో నేను నా భార్యతో కలసి ఒక మస్జిద్‌కు వెళ్ళాను. అక్కడి ముసల్మానులు చాలా అనుచితముగా వ్యవహరించారు. కాని ఇక్కడ జల్సా సమయ వేళలో మరియు తరువాత కూడ నాకు చాలా గౌరవ, మర్యాదలు దక్కినవి."

మరల స్పేయిన్ నుండి సోషలిస్ట్ పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యులు ఇస్టోకియో గారు జల్సాలో పాల్గొని తమ అభిప్రాయమును ఇలా తెల్పినారు. " స్వయముగా నాకు నేను ధార్మికత నుండి దూరముగా ఉండాలని భావించుకున్నాను. కాని అహ్మదియ్య జమాఅత్ ఆచరణాత్మకముగా ప్రేమ పూర్వక సందేశమును అందిస్తుంది. తద్వారా నేను జమాఅత్‌కు దగ్గరయ్యాను. నిన్నటి బైఅత్ కార్యక్రమము నాలో ఒక నూతన ఆలోచనలకు తెర లేపింది. కావున ఈ మరిచిపోలేని సంఘటన వలన నేను చాలా సంతోషంగా ఉన్నాను. ఈ రోజులు నా జీవితంలో మరుపురాని రోజులు. ప్రపంచములో శాంతి సామరస్యతలను కోరువారిగా, అందుకు అనుగుణముగా అచరించువారి దృష్ట్యా నేను కూడ అహ్మదీయుడినే .

బంగ్లాదేశ్ నుండి ఒక విశ్రాంత న్యాయమూర్తి కూడ జల్సాలో పాల్గొన్నారు. వారి పేరు నిజామొద్దిన్. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పినారు. "నేను అహ్మదీయుడిని కాను, కాని అహ్మదీయులు కూడ ముసల్మానులే. ప్రపంచ వివిధ దేశాలలో అహ్మదీయులపై చాలా కాలం నుండి దౌర్జన్యాలు కొనసాగుచున్నాయి. మానవత దృష్ట్యా నేను సానుభూతిని ప్రదర్శిస్తూ అహ్మదీయుల పక్షంన నిలబడుచున్నాను. వివిధ దేశాలలో పర్యటించాను కూడ. ప్రతి వ్యక్తి తన ధర్మము గురించి ప్రచారం చేసుకొను హక్కును కల్గి యున్నాడు. జల్సాలో నిర్వాహణ సంబంధిత అంశాలను పరిశీలించాను. చాలా బాగుగా ఉన్నాయి. జమాఅత్ సభ్యులకు తమ ఖలీఫా పట్ల చాలా ప్రేమాభిమానములు గలవు. విజ్ఞాన అన్వేషణ చాలా గొప్ప అంశం. నేను ప్రసంగాలన్నింటిని చాలా శ్రద్ధతో ఆలకించాను. ఫలితముగా నాలో ఉన్నటువంటి కొన్ని అనుమానాలు కూడ దూరమైయ్యాయి. అహ్మదీయులు అధికముగా సంభాషించవలెను. తద్వారా వారి పట్ల ఉన్నటు వంటి చెడు అభిప్రాయములు దూరమవుతుంటాయి. గతంలో నేను కూడ అహ్మదీయులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ను ఖాతమున్నబీయ్యీన్‌గా విశ్వసించరని భావించేవాడిని. కాని నా భావన సరికాదని ఇక్కడికి వచ్చిన తరువాత తెలిసింది. సంక్షిప్తముగా తెలియజేయునదేమనగా ఈ జల్సా ద్వారా నేను అనేక విషయాలను తెలుసు కున్నాను. కావున నేను ప్రత్యేకించి అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను."

మరల క్రైస్తవ కేథలిక్ వర్గానికి చెందిన హూ ఫరే గారు జల్సాలో పాల్గొన్నారు. వీరు శాస్త్రవేత్తలు, నజం బ్రిటీష్ సోసైటి ఆఫ్ ట్యూరొాన్ ష్రౌడ్ పత్రికకు మాజి సంపాదకులు. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెలియజేసినారు. " నేను క్రమం తప్పకుండా గత 5 సంవత్స రాలుగా జల్సా సాలానాలో పాల్గొనుచున్నాను. ఖలీఫా గారు తమ ఆకర్షణీయమైన దుఆల ప్రభావంను అంతం గాకుండా చూసినందునే ఈ వాతవరణంలో నేను మొదటి సారిగా పాల్గొన్నప్పుడు పొందిన అనుభూతిని నేడు కూడ అదే విధముగా పొందుతున్నాని సగర్వముగా తెల్పుచున్నాను. నేను ష్రౌడ్ ఆఫ్ ట్యూరొాన్ అనుభవజ్ఞుడిని. ఈ దుస్తువుల పట్ల అహ్మదీయులకు ఒక ప్రత్యేకత ఆసక్తి గలదు. అదే మనగా అహ్మదీయులు హజ్రత్ మసీహ్ అనగా ఏసుక్రీస్తు సిలువపై చనిపోలేదనే నమ్మకాన్ని కల్గి ఉన్నారనుటకు ఈ దుస్తువులు ఒక నిదర్శనం. ఈ చిత్రం ఒక మరణించిన వ్యక్తికి నిదర్శనమనే ఏకాభిప్రాయము కల్గి ఉన్న వారందరిని ఈ జల్సాకు ఆహ్వానించడానికి ఏ మాత్రం వెనుకాడడం లేదు. వారు ఏ ధర్మానికి చెందిన వారనే విషయాన్ని పట్టించుకోకుండా అందరిని జల్సాలో పాల్గొనుటకు ఆహ్వానించడం జరుగుతుంది. ఈ చిత్రాన్ని మధ్యయుగ కాలంలో చిత్రీకరించారనేది నా అభిమతం. మసీహ్ సిలువపై నుండి కాపాడబడి కశ్మీర్ వైపు ప్రస్థానం చేసినాడు అనే అహ్మదియుల విశ్వాసానికి ఈ చిత్రం భిన్నమైనది కాదు." వారు తమ వ్యక్తి గత అభిమతాన్ని కూడ ఈ విధముగా తెల్పినారు."అహ్మదీయులు కల్గి ఉన్నటు వంటి అభిమతాన్నే నేను కూడ కల్గి ఉన్నాను. "

రివ్యూవ్యూఆఫ్ రిలిజియస్ వారు ఏర్పాటు చేసిన ప్రదర్శన శాల అహ్మదీయుల విశాల హృదయానికి, శాంతి మరియు సహనశీల స్వాభావికతకు ఒక నిదర్శనం. అక్కడ కొంత సేపు చర్చించడం కూడ జరిగింది. గ్రూపు చర్చలు కూడ జరిగాయి. అమెరికా నుండి వచ్చిన డాక్టర్లు కూడ ఒక గ్రూపుగా చర్చించడం జరిగింది. వారందరు ట్రౌమా వ్యాధికి చికిత్స చేయువారు. వీరందరు అహ్మదీయ అనుభవజ్ఞుల జాబితాలో చేరడం జరిగింది. వారందరు ఈ గ్రూపులో పాల్గొన్నారు. మసీహ్ సిలువపై నుండి కాపాడబడినాడు అనే వాధనను వినిపించు వారికి ఈ డాక్టర్ల విశాల పరిజ్ఞానం ఒక పటిష్ట ఆధారముగా సహాయమును అందించినది. వీరు కూడ చాలా ప్రభావితులైనారు.

మరల కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయములో ప్రొఫేసర్‌గా పనిచేయుచున్న మరియు ష్రౌడ్ ఆఫ్‌ట్యూరన్ కమిటిలో ప్రభుత్వ సభ్యత్వం గల పీటర్ విలియం గారు జల్సాలో పాల్గొన్నారు. వారు తమ అభిప్రాయాలను ఈ విధముగా వెల్లడించారు. " నేను మొదటి సారిగా జల్సాలో పాల్గొను చున్నాను. గత జల్సాలలో పాల్గొనలేక పోయినందుకు నేను చింతిస్తున్నాను. ఇకపై నేను ఇలాంటి జల్సాలో తప్పకుండా పాల్గొనాలని ఆశిస్తున్నాను. రాబోవు కాలంలో నిర్వహించబడే జల్సాలలో తప్పకుండా పాల్గొంటాననే నమ్మకం కూడ నాకు కల్గింది. అయినా కూడ నేను ఈ జల్సాతో చాలా ప్రభావితుడినైనాను. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు సమావేశం కావడం, ఇంతగా శ్రమించడం, అంతగా ఖర్చు చేయడం, ఇవన్ని ఆప్యాయతతో కొనసాగిపోవడం నన్ను చాలా ప్రభావితుడిని చేశాయి. ట్యూరొాన్ ప్రదర్శన కోసం అంతగా శ్రమించడం, ఎంతో శ్రద్ధతో జమాఅత్ అహ్మదియ్య ఆ ప్రదర్శనను ప్రదర్శింప జేయడం వంటివి అహ్మదీయులు ఈ అంశంపై మరింత విజ్ఞానాన్ని తెలుసుకోవాలను కుంటున్నారనుటకు ఒక నిదర్శనం. ఇప్పటి వరకు మేముకూడ వాస్తవానికి ఈ విషయాన్ని పూర్తిగా అర్థం చేసుకోలేక పోయాము.

మరల కెనడాకు చెందిన అబోరిజనల్ సంస్థకు చెందిన ప్రాతినిధ్యం కూడ జల్సాలో జరిగింది. అబోరిజనెస్ సంస్థకు చెందిన ప్రతినిథి పేరు మైయాన్ గన్ హెన్రి. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పినారు. " జల్సా సాలానాలో పాల్గొనడం నిజానికి నాకు దక్కిన ఒక సువర్ణ అవకాశముగా భావిస్తున్నాను. ఎందుకనగా ఈ జల్సా వలన నా జీవితం పూర్తిగా మారిపోయింది. ఇకపై నేను ఇస్లాంను గూర్చి గతంలో కన్న ఎక్కువగా తెలుసుకున్నాను. ఇస్లాం ధర్మములో మరియు కెనాడా యొక్క ప్రాచీన ధర్మములో అనేక విషయాలు ఒకే విధముగా ఉన్నాయనే అభిప్రాయానికి నేను వచ్చాను. ఇస్లాం మహిళలకు ప్రత్యేక హక్కులను కల్పిస్తుంది అనే విషయం నిజానికి నన్ను ఆశ్చర్యపర్చింది. గతంలో నాకు నలువైపులు ముస్లిం పురుషులే కనిపించేవారు. కాని మహిళలకు కూడ పురుషుల వలే అన్ని రకాల సౌకర్యాలు, ఏర్పాట్లు కల్పించబడ్డాయని తరువాత తెలిసింది. ఈ వాస్తవం గురించి అనేక మంది ముస్లిమేతరులకు ఇప్పటికి తెలియదు. కావున ఇస్లాం ధర్మము స్త్రీ పురుషుల హక్కులలో తారతమ్యాలు చూపదనే విషయాన్ని నేను వారికి తెలియపర్చుతాను." వీరు నాతో భేటి అయ్యారు. ఆ భేటిని గూర్చి వారు " ఈ భేటి కూడ నాపై చాలా మంచి ప్రభావాన్ని చూపింది" అని తెల్పినారు.

అదే విధముగా చీఫ్ రేన్ వార్న్ షిబోయర్ గారుకూడ జల్సాలో పాల్గొన్నారు. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పినారు. " ఇంత గొప్ప జల్సాలో నా అభిప్రాయమును వెల్లడించు అవకాశంను కల్పించి నందుకు నాకు చాలా ఆనందముగా ఉంది. ఇస్లాం శాంతి యుత ధర్మమని, దేవుని ప్రాణులను ప్రేమించాలని బోధిస్తుందని వింటుంటే నేను నమ్మలేక పోయాను. అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారికి అబారిజనల్ కమ్యూనిటికి చెంది అతి గౌరవమైన బిరుధును అందించాలని నేను ఆశిస్తున్నాను. నా అభిప్రాయాన్ని ఇక్కడి వారికి తెలియజేశాను. అందుకు నేను నిర్ణయించు

కున్నదేమనగా మా తలపై ఉన్నటు వంటి కిరీటంలో నుండి కొన్ని ఈకలను తీసి అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ఇమాం గారికి అందించాలని నిర్ణయించుకున్నాను. ఇది మా ఆచారము ప్రకారం చాలా అరుదైన గౌరవం. ఇంత వరకు నేను ఏ నాయకుడికి కూడ ఇలా బహుకరించలేదు. నేను అహ్మదియ్యా జమాఅత్‌ను, దాని సిద్ధాంతాలను చాలా గౌరవిస్తాను. నాకు తోడుగా అహ్మదీయులు ఉండడం కూడ నాకు చాలా గౌరవంగా ఉంది. " ఆ తరువాత వారు నాతో భేటి అయిన సమయంలో ఆ రెక్కలను నాకు బహుకరించారు.

బెలీజ్ నుండి రేనే ట్రూజిలో గారు కూడ జల్సాలో పాల్గొన్నారు. వీరు లౌ ఎఫ్. ఎం చానల్ యొక్క డైరెక్టర్ ఆఫ్ న్యూస్ గా పని చేయు చున్నారు. వారు తమ అభిప్రాయమును తెల్పుచూ ఇట్లనిరి. " అహ్మదీయులలో నేను ఐక్యతను చూశాను. అది ఒక నూతన ఆత్మకు జన్మనిచ్చును. ఆ ఐక్యతను చూసినచో మనస్సులో శాంతిసామరస్యతల కోసం ఒక ఆకాంక్ష ప్రారంభమగును. మాకు ఎన్నో సౌకర్యాలు కల్పించడం జరిగింది. ఏర్పాట్లన్ని చాలా కట్టుదిట్టముగా గలవు. నేటి కాల పరిస్థితులకు అనుకూలముగా అహ్మదియ్య జమాఅత్ ఇమాం ప్రసంగాలు గలవు. మహిళలో ఖలీఫా గారు చేసిన ప్రసంగం నన్ను చాలా ప్రభావితురాలిని చేసింది. ఆ ప్రసంగం నన్ను ఇస్లాంను ధర్మమును గూర్చి ఇంకా తెలుసు కోవాలనే కోరికను పెంచినది. జల్సాలో పాల్గొనడం వలన అహ్మదియ్యత్‌ను గూర్చి మరియు ఇస్లాంను గూర్చి ప్రశ్నలు అడిగి తెలుసుకోవడం జరిగింది. వాటి ద్వారా నాకు చాలా ప్రయోజనం చేకూరింది."

మరల బెలీజ్ నుండి చెస్టర్ విలియం గారు జల్సాలో పాల్గొన్నారు. వీరు బెలీజ్ నగర పోలీస్ కమీష్నర్‌గా పని చేయుచున్నారు. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పినారు. " ఇస్లాంను గూర్చి అనేక విషయాలను నేను తెలుసుకున్నాను. ఈ జల్సాలో పాల్గొనడానికి ముందు వరకు ముసల్మానులందరు ఒకే విధముగా ఉంటారని భావించేవాడిని. కాని నేడు ఇస్లాంలో కూడ అనేక వర్గాలు ఉన్నాయని తెలిసింది. అహ్మదీయులు శాంతిని వ్యాపింపజేస్తారనే విషయం చాలా గర్వకారణం. యువకులను తీర్చిదిద్దుటకు చాల సమయాన్ని కేటాయిస్తుంటారు."

అమెరికా నుండి ప్రభుత్వం తరుపున కాంగ్రేస్ సభ్యులు, యు.ఎస్ ధార్మిక స్వేచ్ఛ కమీషన్ ప్రతినిధులు కూడ జల్సాలో పాల్గొన్నారు. అదే విధముగా చైన నుండి ఒయుగుర్ ముస్లిం తెగకు చెందిన ప్రతినిధులు కూడ జల్సాలో పాల్గొన్నారు. వారిట్లనిరి. " నేను జల్సా సాలానా యు.కే మరియు యు.ఏ.ఎస్ రెండింటిలో పాల్గొన్నాను. జమాఅత్ అందరితో కలసి మెలసి పని చేస్తుంది. ఇది చూడడానికి చాలా విచిత్రముగా, అద్భుతముగా ఉంటుంది. జమాఅత్ యొక్క స్వచ్ఛంద సేవకులు అతిథులకు నిస్వార్థముగా సేవలందించడం చాలా గొప్ప విషయం. ఈ జల్సా యువకులందరికి ఐక్యత్యమును నేర్పుతుంది. ఒకే సమాజ స్ఫూర్తిని నింపుతుంది. " ఇవి వారి అభిప్రాయాలు. మిగిలిన వాటిని వదిలి వేస్తున్నాను.

అర్జెంటీనా నుండి ఒక పాత్రికేయుడు జల్సాలో పాల్గొన్నారు. వారిని గూర్చి ప్రస్తావించెదను. వారు తమ అభిప్రాయాలను ఈ విధముగా తెల్పిరి. " నేను ఒక పాత్రికేయుడిగా అనేక కార్యక్రమాలలో పాల్గొంటాను. కాని మీ జల్సాలో నేను ఒక అసాధరణమైన విషయాన్ని చూశాను. జల్సాలో పాల్గొన్నవారు, సభ్యులు అందరు ఒకానొక సమయంలో ఆతిథ్యమిచ్చు వారిగా కనిపిస్తుంటారు. ఇరువురు అతిథులుగా, ఆతిథ్య నిర్వాహకులుగా కనిపిస్తుంటారు. ఇతర కార్యక్రమాలలో అతిథులు, ఆతిథ్యమిచ్చువారు వేరు వేరుగా కనిపిస్తుంటారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వాహించి నప్పుడు అతిథులు ప్రత్యేకముగా కనిపించుటకు ప్రయత్నిస్తుంటారు. కాని ఈ కార్యక్రమములో మాత్రం అందరు అతిథులే, అందరు ఆతిథ్య నిర్వాహకులే అనట్లుగా కనిపిస్తుంది. అవసరం ఉన్నప్పుడు అతిథుడు కూడ ఆతిథ్య నిర్వాహకుడిగా మారిపోతుంటాడు." ఇదే మన జల్సాల ప్రత్యేకత. ఈ ప్రత్యేకత ప్రతి జల్సాలో కనిపించవలెను.

అదే విధముగా కొలంబో నుండి మరొక పాత్రికేయుడు జీసెస్ గెబలాన్ గారు జల్సాలో పాల్గొనుటకు వచ్చారు. వారు వృత్తి పరంగా న్యాయవాదులు. వారు తమ అబిప్రాయమును ఈ విధముగా తెల్పినారు. " మానవ హక్కులను గూర్చి వర్తమాన ఖలీఫా గారు చేసిన ప్రసంగం నన్ను ఎంతగానో ఆకట్టుకున్నది. నేను ఒక జర్నలిస్ట్‌గా వివిధ రాజకీయ, సామాజీక, ధార్మిక నాయకులెందరితోనే భేటి అయ్యాను. ఆ క్రమంలోనే నేను అహ్మదియ్యా జమాఅత్ ఇమాంతో కూడ భేటి అయ్యాను. వారితో భేటి కావడం నాకు చాలా సంతోషాన్ని కల్గించింది. ఇస్లాం యొక్క అందమైన బోధనలను కొలొంబియాలో కూడ వ్యాపింపజేయుటకు అహ్మదియ్య మిష్నరీలను మా దేశానికి పంపించ గలరని నా ఆకాంక్ష. వీరి ఆవశ్యకత నా దేశానికి చాలా అవసరం.

అదే విధముగా బి.బి ఎస్ టి.వి యుగాండోకు చెందిన సి.ఈ.వో గారు జల్సాలో పాల్గొన్నారు. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పిరి. " ఇంత పెద్ద సమావేశం ఎలాంటి పోలీస్ సిబ్బంధి గాని, ప్రత్యేక బలగాలు గాని లేకుండా, ఇంత క్రమశిక్షణగా కొనసాగడంను చూసి నేను చాలా ఆశ్చర్యపోయాను. నేను క్రైస్తవుడిని. జల్సాలో జీసస్ ఇన్ ఇండియా అనే ప్రదర్శనను కూడ చూశాను. అక్కడ ఒక నిర్వాహాకునితో చర్చ కూడ జరిగింది. అప్పుడు వారు బైబిల్ ప్రకారముగానే కొన్ని ఆధారాలను చూపడం జరిగింది. వాటిపై గతంలో నేను ఎన్నడు ఇంతగా శ్రద్ధగా చూపలేదు. అహ్మదీయులకు క్రైస్తవుల కన్న ఎక్కువ బైబిల్ జ్ఞానం గలదనే విషయాన్ని గ్రహించి నేను చాలా ఆశ్చర్యపోయాను. "

మరల బోలేవా నుండి కూడ టి.వి చానల్ ప్రతినిథులు పాల్గొనడం జరిగింది. వీరు పెద్ద పెద్ద కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు. వారి పేరు ఆరెండియా. వారు ఇట్లనిరి. " ఇదొక విజయవంతమైన కార్యక్రమము. ఇంతకు ముందు జల్సా సాలానా కెనడాలో కూడ పాల్గొను అవకాశం లభించిది. ఈ జల్సాలలో పాల్గొనడం వలనే నాకు ఇస్లాంను గూర్చిన అవగాహన పెరిగింది. జల్సా వాతవరణం, జల్సాలో చేయబడిన ప్రసంగాలు, ఉపన్యాసాల ద్వారా ఇస్లాంను గూర్చి నాలో ఉన్నటు వంటి అనుమానాలన్నియు దూరమైపోయాయి."

యుక్రేయిన్ నుండి ఎగీర్ గారు అను మిత్రులు జల్సాలో పాల్గొన్నారు. వీరు ధార్మిక అంశంలో పి.ఎచ్.డి పూర్తి చేశారు. డాక్టరేట్ బిరుదును కూడ పొందారు. రెండు పుస్తకాలను కూడ రచించారు. వీరు అహ్మదియ్య జమాఅత్ లెటరేచర్‌ను చాలా అధికముగా అధ్యాయనం చేయడం జరిగింది. జల్సాలో పాల్గొన్నారు. ఆ తరువాత బైఅత్‌కూడ చేశారు. వీరు యుక్రేయిన్ జాతికి చెందిన మొదటి అహ్మదీయులు. వారు తమ అభిప్రాయమును ఇలా వెల్లడించారు. " నా జీవితంలో నేను అనేక అంశాలపై నిర్వహించబడుచున్న అనేక అంతర్జాతీయ సమావేశాలలో, వేడుకలలో కూడ పాల్గొన్నాను. కాని జల్సా సాలానాలో పాల్గొనడం వలన నా మనస్సు, ఆత్మపై ఎంతో ప్రభావాన్ని చూపింది. ఆ ప్రభావమును నేను ఈ లోకంతో పాటు పరలోకం చేరు వరకు కూడ గుర్తుంచుకుంటాను." మరల వారిట్లనిరి. " అరబి భాషలో అన్వార్ అనే ఒక పదం గలదు. అనగా కాంతి అని దాని అర్థం. జల్సా సాలానా కూడ విశ్వాసం, అభిమానంతో నిండినటు వంటి ఒక కాంతి. ఇది తన స్వభావికతతో మొత్తం మానవ జాతిని ప్రకాశింప జేస్తుంది." మరల వారిట్లనిరి. " ఈ ప్రపంచములో నా జీవిత లక్ష్యమేమిటి అనే విషయాన్ని ఖలీఫతుల్ మసీహ్ గారి ప్రసంగాలు నాకు తెలియజేశాయి. ప్రతి ఒక్కరు ఎంతో శ్రమతో తమ బాధ్యతలను నిర్వహించారు." అని నిర్వాహాన అంశాలను గూర్చి కూడ తెల్పినారు.

అదే విధముగా మెక్సికోకు చెందిన మరొక విషయాన్ని తెలియ జేయుదును. మారిఅ గారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పినారు. " నేను ఇస్లాంను స్వీకరించి కేవలం రెండుమాసాలే అవుతుంది. ఇస్లాంను గూర్చి చాలా ప్రశ్నలు నాలో కదలాడుచుండెను. కాని జల్సాలో పాల్గొనడం వలన నేను ఇస్లాంను గూర్చి అనేక విషయాలు తెల్సుకో గలిగాను. తద్వారా నాలో కల్గుతున్న ప్రశ్నలకు సమాధానాలు లభించాయి. నాలో ఉన్నటువంటి అనుమానాలు కూడ దూరమయ్యాయి. ఈ జల్సాలో పాల్గొనడం నిజానికి మరిచిపోలేని ఒక అద్భుత జ్ఞాపకం. జల్సాలో పాల్గొనడం వలన నేను ఒక ఖచ్చితమైన ముసల్మాను అని సగర్వముగా చెప్పుకోగలను. ఇకపై సగర్వముగా నేను ముసుగును కూగ ధరించెదను. ఎల్లప్పుడు ధరిస్తూనే ఉంటానని నేడు నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను.

పిరాగోకు చెందిన ఒక నూతన అహ్మదీయురాలు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పిరి. "జల్సా చాలా గొప్పగా నిర్వహించ బడింది. నేను ఖలీఫా గారి ప్రసంగాలను విన్నాను. అందులోని విషయాలు ఎంతో ఆచరించదగినవి." నా ప్రసంగం గూర్చి తెల్పినారు. " నాలో కదులా డుచున్న ప్రశ్నలకు సమాధానాలు కూడ లభించాయి. ఖలీఫా గారు నా ప్రశ్నలను దృష్టిలో పెట్టుకొనియే తమ ప్రసంగాన్ని సిద్ధము చేసుకున్నారా అనే భావన నాలో కలుగ సాగింది. నేను ఆధ్యాత్మిక పరమైన ఎన్నో విషయాలను నాతో నా వెంట తీసుకవెళ్ళుచున్నాను."

దీనిని కూడ అల్లాహ్ తాలా మహత్యంగానే చెప్పుకోవచ్చును. అతడే

స్వయముగా ఈ విధముగా ప్రసంగాలను తయారు చేయిస్తుంటాడు. పైగా ప్రజలపై ఆయా ప్రసంగాల ప్రభావం చాలా అధికముగా ఉంటుంది.

ఇప్పుడు ప్రెస్ & మీడియాకు చెందిన నివేదికను గూర్చి ప్రస్తావించెదను. మిగితా అభిప్రాయాలను వదిలి వేయుచున్నాను. మన కేంద్రీయ ప్రెస్ & మీడియా నివేదిక ప్రకారం ఇప్పటి వరకు 183 మీడియా రిపోర్ట్ ప్రసారం చేయబడ్డాయి. మీడియా కవరేజ్ పరంపర నేటికి కొనసాగుతూనే ఉంది. ఆ నివేదిక ప్రకారం 177 మిలియన్ ప్రజల వరకు జమాఅత్ సందేశం అందినది. మీడియా ప్రసారాలు జరిగిన చానెల్స్ వివరాలు ఈ విధముగా గలవు. బీ.బీ.సి రేడియో4, బీ.బీ.సి వరల్డ్ సర్విస్, బీ.బీ.సి ఏషియన్ నెట్ వర్క్, టెలి గ్రాఫ్ (డచ్ నేష్నల్ న్యూస్ పేపరు.)గలవు. సికాయి న్యూజ్, ఆయి.టీ.వి, ఎక్స్‌ప్రెస్, హెఫంగ్‌టన్ పోస్ట్, ప్రెస్ అసోసియేషన్స్, ఇ.ఎఫ్.ఇ, యాహూ న్యూస్, అదే విధముగా యు.కే, బ్రెజిల్, హాలండ్, స్పేయిన్, అర్జెంటీనా, పనామా, కొలంబియా, చిలి, పేరూ, వెనిజేవలా, కెమ్రోన్, నైజీరియా, బెల్జియం, ఘానా, ఇటలీ మొ॥ దేశాలలో ప్రసారాలు జరిగాయి.

ఎంటిఏ ఆఫ్రికా ద్వారా కూడ 19 చానెల్స్‌లో ప్రసారాలు చేయబడ్డాయి. (అల్ హంద్ లిల్లాహ్). అల్లాహ్ తాలా అనుగ్రహం వలన జమాఅత్‌కు చెందిన సభ్యుల, జల్సాలో పాల్గొన్న అహ్మదీయుల, ఇతరుల అభిప్రాయాలు అధిక సంఖ్యలో గలవు. వీరందరు జల్సా సందర్భములో ఈ కార్యక్రమాలను చూశారు, చాలా ప్రభావితులైనారు.

అల్లాహ్ తాలా జల్సాలో పాల్గొన్న అహ్మదీయులకు, ఈ జల్సాను వారి విశ్వాస పటిష్టతకు మూలం చేయుగాకా!, వారు ఇక్కడ విన్న విషయాలను, నేర్చుకున్న పాఠాలను అనుసరించుచు, ఆచరించువారు అగుదురు గాకా!, ప్రెస్ & మీడియా ద్వారా ప్రపంచానికి జమాఅత్ సందేశం చేరవేయడం జరిగింది. ఈ సందేశం ప్రజలను ప్రభావితం చేయునట్లు అల్లాహ్ తాలా అనుగ్రహించుగాకా!, వారికి కూడ అహ్మదియ్యత్‌ను అనగా స్వచ్ఛమైన ఇస్లాంను స్వీకరించు భాగ్యమును కల్పించుగాకా!.

నమాజ్ తరువాత నేనొక పరోక్ష జనాజ నమాజ్‌ను చదువించెదను. ఆ జనాజ ముజీబుర్రహ్మాన్ అడ్వకెట్ గారిది. వీరు జులై 30, 2019న 85 సంవత్సరాల వయస్సులో తాహిర్ ఆర్ట్ ఇన్స్టిట్యూట్‌లో పరమపదించిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నాఇలైహి రాజిఊన్. ముజీబుర్రహ్మాన్ అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వసియ్యత్ చేశారు. వీరి తండ్రి గారు మౌలానా జిల్లుర్రహ్మాన్ గారు మురబ్బి సిల్‌సిలా. వారు తన భార్యతో పాటు కూడ వీరిని ఇతర పిల్లలను బాల్యంలోనే ఖాదియాన్‌కు పంపించినారు. ముజీబుర్రహ్మాన్ గారి శ్రీమతి వీరిని వీరి సోదర సోదరీ మణులను శిక్షణ కోసం బాల్యంలోనే బెంగాల్ నుండి ఖాదియాన్‌కు పంపినారు. వారి తండ్రి గారు హజ్రత్ హాఫిజ్ రోషన్ అలీ (రజి) గారి ప్రథమ శిష్యులలో ఒకరు. మౌలానా జలలోద్దీన్ శంష్, గులాం అహ్మద్ బదూమిలిహి మొ॥వారు వారి తోటి విద్యార్థులు. వారు సుమారుగా 36 సంవత్సరాల పాటు బెంగాల్‌లో జమాఅత్‌కు సేవలందించారు.

ముజీబుర్రహ్మాన్ గారు వృత్తి రీత్య న్యాయవాదులు. అల్లాహ్ తాలా దయ వలన ఎంతో విజయవంతులైన న్యాయవాదులు. పైగా వీరు జమాఅత్‌కు చాలా సేవలందించారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలీస్ రహ్మాహుల్లాహ్ తాలా వీరిని 1980లో రావల్ పిండి జమాఅత్‌కు అమీర్‌గా నియమించినారు. 1998 వరకు వీరు అమీర్‌గా సేవలందించారు. 1974లో వీరు బైఅతుల్ హంద్ మిరి రోడ్డ్ రావల్‌పిండిలో ఉన్నటువంటి మస్జిద్ వాజ్యంలో వీరు చాలా వరకు సేవలందించారు. 1978లో దేరా ఘాజి ఖాన్‌లోని మస్జిద్ వ్యాజ్యమును వీరు హైకోర్ట్‌లో వాదించారు. అనేక విధాలుగా జమాఅత్‌కు సేవలందించారు. వాటిలో వీరు వాదించసాగారు, వాదనల హక్కును కూడ నెరవేర్చారు. 1978లో వీరిని మజ్లిస్ శూరా స్టాడింగ్ కమిటి సభ్యులుగా నియమితులైనారు. ఆ తరువాత సదర్ అంజుమన్ అహ్మదియ్యా నియమ నిబంధనలను సవరించునప్పుడు కూడ వీరికి సేవలందించు భాగ్యము లభించినది. ఫిఖ్హా అహ్మదియ్య మొదటి భాగంను రూపకల్పన చేయునప్పుడు వీరికి కూడ సేవలందించు భాగ్యము లభించినది. 1977-78 వరకు జల్సా సాలానాలో ఉపన్యసించు అవకాశం లభించింది. ఇస్లాం మరియు మత సామరస్యము అంశంపై 1979 నుండి 83 వరకు ఉపన్యాసించు అవకాశం లభించినది. 83లో ఇస్లాంలో విభేదాలకు గల కారణాలు, అహ్మదీయులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దృష్టిలో, ఆఫియత్ కా హిసార్‌హు!, అహ్మదియ్య వృక్షానికి తీయని ఫలాలు అనే అంశాలపై ఉపన్యసించు అవకాశం లభించినది. వివిధ ఎంటిఏ కార్యక్రమాలలో పాల్గొను భాగ్యము కూడ లభించినది. ఇతరుల ఆరోపణలకు సమాధానములిచ్చేవారు. వీరికి ధార్మిక విద్య అధికముగా ఉండేది. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వీరికి ప్రాపంచిక జ్ఞానం కూడ గలదు. ఎంతో స్పష్టముగా మాట్లాడేవారు. ఈ విధముగా అల్లాహ్ తాలా వారికి ఒక ప్రత్యేకమైన నైపుణ్యాన్ని అందించెను. దాని ద్వారా వారు చాలా వరకు ప్రయోజనంను పొందారు. అల్లాహ్ తాలా వీరికి జమాఅత్‌కు సేవలందించు భాగ్యమును కూడ కల్పించాడు. ఎంటిఏ కార్యక్రమాలలో అనేక కార్యక్రమాలను నిర్వహించారు. 1974లో పాకిస్తాన్ పార్లమెంట్‌లో చేసిన తీర్మాణంపై చర్చలు, అంతర్జాతీయ స్థాయిలో విజ్ఞానవంతులను ఇంటర్వ్యూ చేయడం, బరాహినే అహ్మదియ్య సంకేతాలను చాటి చెప్పడం వంటి వాటిలో పాల్గొన్నారు. 1984లో ఇమ్తినా ఖాదియానియత్ ఆర్డినెన్స్‌కు వ్యతిరేకముగా ధార్మిక కోర్టులో వ్యాజ్యమును మోపారు. ఆ వ్యాజ్యమును వాదించు అవకాశం కూడ వారికే దక్కినది. అక్కడ కూడ వీరు ఆ వ్యాజ్యపు వాదనలలో పూర్తిహక్కును చెల్లించారు. సైనిక న్యాయస్థానాలలో కూడ వీరికి వాదించు భాగ్యము లభించినది. జమాఅత్‌కు వ్యతిరేకముగా చేపట్టిన వ్యాజ్యాలలో దైవ మార్గంలో బంధీలైన అహ్మదీయులకు సేవలందించు భాగ్యమును కూడ వీరుపొందారు. 1993లో సుప్రీంకోర్టులో ప్రాథమిక హక్కుల కోసం వేసిన వ్యాజ్యపు టీంలో వీరుకూడ ఒక సభ్యులు. ఆ వ్యాజ్యములో కూడ వారికి అవకాశం లభించినది.

1976లో కరాచిలో నిర్వహించ బడిన జొరాస్టిస్ సమావేశంలో తమ అన్వేషణను చదవి వినిపించు భాగ్యం లభించినది. ఇంగ్లాండ్, జర్మని, స్విర్జలాండ్, అమెరికా, కెనడా, జాపాన్ మొ॥లగు దేశాలలో మానవ హక్కుల విషయంలో విద్యావేత్తలతో, మేథావులతో చర్చించు, సెమినారులను నిర్వహించు , పాల్గొను అవకాశంను పొందినారు. అమెరికాలో గల మోనిసోటా రాష్ట్ర విశ్వవిద్యాలయంలో న్యాయ శాస్త్ర విద్యార్థులనుద్దేశించి ప్రసంగించు అవకాశంను పొందినారు. జర్మనిలోని ఒక కోర్టులో ఒక కేసు విషయంలో 18 గంటల పాటు నిర్వహించిన వ్యాజ్యమును కూడ రికార్డు చేయించు అవకాశం వీరికి దక్కింది. 2014లో అమెరికాలోని వివిధ విశ్వవిద్యాలయాలలో లెక్చర్ ఇచ్చుటకు ఆహ్వానించబడిరి. అక్కడ వారు ధర్మము మత సామరస్యపు స్వతంత్రపు అంశంపై ప్రసంగించిరి. మరల రాయిస్ విశ్వవిద్యాలయంలో 2017లో ఖుర్‌ఆన్ సమావేశాలు నిర్వహించగా, అహ్మదియ్య జమాఅత్‌కు కూడ ఆహ్వానం అందినది. నేను వారిని అక్కడికి పంపినాను. వీరు అక్కడ ప్రాతినిధ్యపు హక్కును చెల్లించిరి. అక్కడ కూడ పవిత్ర ఖుర్‌ఆన్ ఉపకారంను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచనల ఆధారముగా ప్రసంగించినారు.

స్విర్జర్‌లాండ్ మరియు కెనడాలో ఎమిగ్రేషన్ బోర్డు ముందర న్యాయపరమైన అంశాలను గూర్చి ప్రసంగించిరి. ఇలా అనేక రకాల సేవలు గలవు. వారికి అప్పగించిన ప్రతి జమాఅత్ కార్యమును వారు అల్లాహ్ తాలా దయతో అంకిత భావంతో పూర్తి చేశారు. అందుకు పూర్తి హక్కులను చెల్లించారు.

వీరి వివాహం వీరి పెదనాన్న కుమార్తెతో జరిగింది. వీరి భార్య 1999లో మరణించినది. వారికి ముగ్గురు కుమారులు, అజీజుర్రహ్మాన్ వఖాస్ గారు, రావల్‌పిండ్‌లో న్యాయవాదిగా కొనసాగుచున్నారు. వీరు కూడ జమాఅత్ వ్యాజ్యాలలో సహాయమును అందిస్తుంటారు. డాక్టర్ అతాఉర్రహ్మాన్ గారు ప్రస్తుతం వీరు కతార్‌లో ఉంటున్నారు. ఖలీలుర్రహ్మాన్ హమాద్ గారు వీరు పాకిస్తాన్‌లోనే ఉన్నారు.

అల్లాహ్ తాలా క్రీ॥శే॥వారితో క్షమ, దయ గుణంతో వ్యవహరించు గాకా! తమ ప్రియమైన వారి ఆస్థానంలో వీరికి కూడ చోటు నివ్వుగాకా!, నేను ముందుగా తెల్పినట్లుగా నమాజ్ తరువాత జనాజ చదువించెదను.

### ఉప శాఖల వార్షిక సమావేశాలు, ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ భారత్ దేశపు ఉపశాఖల (మజ్లిస్ అన్సారుల్లాహ్, మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య, లజ్నా ఇమా అల్లాహ్) కొరకు జాతీయ స్థాయిలలో సమావేశాలు జరుపుకొనుటకు దివి, 18, 19, 20 అక్టోబర్ 2019 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి,

కావునా ఉపశాఖల సభ్యులు, సభ్యురాల్లు ఖాదియాన్‌లో నిర్వహించ బదుచున్న ఈ ఆధ్యాత్మిక సమావేశాలలో పాల్గొనుటకు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! జజాకుముల్లాహ్.

# జుమా ప్రసంగము

ముందుగా ప్రస్తావించ బడుచున్న అనుచరుని పేరు హ్రజత్ ఖతాదా బిన్ నుఅమాన్ అన్సారి (రజి). హ్రజత్ ఖతాదా (రజి) అన్సార్ కు చెందిన ఖజ్‌రజ్ వర్గానికి చెందిన బనూజఫర్ వంశానికి చెందినవారు. వారి తండ్రి పేరు నుఅమాన్ బిన్ జైద్, మరియు తల్లి గారి పేరు ఉనైస బిన్త్ ఖైస్. హ్రజత్ ఖతాదా (రజి)కు అబూ ఉమర్ కాకుండా అబూ అమ్రూ, అబూ అబ్దుల్లాహ్ అనే బిరుదులు కూడ గలవు. హ్రజత్ ఖతాదా (రజి) హ్రజత్ అబూ సయీద్ ఖుద్రి (రజి) తల్లి వలన సోదరులు. హ్రజత్ ఖతాదా (రజి)కు 70 మంది అనుచరులతో కలసి బైఅత్ అక్బా సానియాలో పాల్గొనే అవకాశం లభించినది.

హ్రజత్ ఖతాదా బిన్ నుఅమాన్ రజియల్లాహు అనుహు ఇట్లనిరి. అన్సారులలో ఒక వంశమును బనూ ఉబైరఖ్ అని పిలిచేవారు. వారిలో ముగ్గురు సోదరులు గలరు. బిషర్, బషీర్, ముబష్షిర్. బషీర్ దాంబికుడు. కవితలు పాడేవాడు. ఆ కవితల ద్వారనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను అవమానించేవాడు. చెప్పుకోవడానికి ఇతడు ముస్లిమే అయినప్పటికి ఇతని నడవడిక మాత్రం అందుకు అనుగుణముగా ఉండేది కాదు. ఆపై వారిని ఫలాన ఫలాన అరబ్‌లు ఇలా అన్నారు అలా అన్నారు అని మాట మార్చేవాడు.

జుమా సమయం రెండవ అజాన్ నుండి లేదా అంతకన్న కొంత ముందు నుండి ప్రారంభమై నమాజ్‌లోసలాం తెల్పు వరకు ఉంటుంది. ఒకవేళ ఈ రెండు సమయాలను కలిపినచో ఒకవేళ జుమా ప్రసంగం చిన్నదైనచో ఆ సమయం సుమారు అరగంట అవుతుంది. ఒకవేళ జుమా ప్రసంగం పెద్దగా ఉన్నచో ఆ సమయం సుమారుగా గంట నుండి గంటన్నర వరకు ఉంటుంది. ఆ గంట లేదా గంటన్నరలో ఒక సమయం వచ్చును. ఆ సమయంలో మానవుడు దుఆ చేసినచో అది స్వీకరించబడును. కాని ఆ 90 నిమిషాల వ్యవధిలో ఆ సమయం ఎప్పుడు వస్తుంది అనేది ఎవరికి తెలియదు.

మరొక కథనము ఈ విధముగా గలదు. హ్రజత్ అబూహురైర (రజి) ఇలా ఉల్లేకించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. జుమా రోజు ఒక ఘడియ వచ్చును. ఒకవేళ ముసల్మానుడు ఆ సమయంను పొందినచో అల్లాహ్‌నుండి క్షేమమును కోరుకుంటున్నచో అతని ఆ కోరికను అల్లాహ్ తీర్చును. అది అసర్ నమాజ్ తరువాత వచ్చును.

మరల అబూ సల్మా ఇట్లనిరి. మరల నేను ఇలా విన్నవించుకొంటిని. ఓ అబూసయీద్ (రజి)! హ్రజత్ అబూ హురైర (రజి) మాకు ఒక హదీస్‌ను వినిపించేవారు. అదేమనగా జుమా రోజున ఒక ఘడియ వస్తుంది. ఈ విషయమును గూర్చియే తెలుసుకొనుటకు వెళ్ళిరి. కాని అప్పటికే కర్రలను చక్కగా చేయుచున్నందున వాటి ప్రస్తావన కూడ మధ్యలో వచ్చింది.

హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ మజ్‌వూన్ (రజి) బదర్‌గాకుండా ఉహద్ మరియు ఖందఖ్ ఇతర యుద్ధాలలో కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొనిరి. హ్రజత్ ఉస్మాన్ (రజి) ఖిలాఫత్ కాలంలో 60వ సంవత్సరాల వయస్సులో హిజ్రి30వ సంవత్సరం మృతి చెందిరి.

అల్లాహ్ తాలా ఈ అనుచరుల స్థాయిని పెంచుగాకా! (ఆమీన్).

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హ్రజత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 16 ఆగష్టు 2019 ( 16 జహూర్ 1398 హి.ష) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

నేడు కూడ నేను బద్రి అనుచరులను గూర్చి ప్రస్తావించెదను. చాలా కాలం నుండి ఈపరంపర కొనసాగుతుంది.

ముందుగా ప్రస్తావించ బడుచున్న అనుచరుని పేరు హ్రజత్ ఖతాదా బిన్ నుఅమాన్ అన్సారి (రజి). హ్రజత్ ఖతాదా (రజి) అన్సార్ కు చెందిన ఖజ్‌రజ్ వర్గానికి చెందిన బనూజఫర్ వంశానికి చెందినవారు. వారి తండ్రి పేరు నుఅమాన్ బిన్ జైద్, మరియు తల్లి గారి పేరు ఉనైస బిన్త్ ఖైస్. హ్రజత్ ఖతాదా (రజి)కు అబూ ఉమర్ కాకుండా అబూ అమ్రూ, అబూ అబ్దుల్లాహ్ అనే బిరుదులు కూడ గలవు. హ్రజత్ ఖతాదా (రజి) హ్రజత్ అబూ సయీద్ ఖుద్రి (రజి) తల్లి వలన సోదరులు. హ్రజత్ ఖతాదా (రజి)కు 70 మంది అనుచరులతో కలసి బైఅత్ అక్బా సానియాలో పాల్గొనే అవకాశం లభించినది. కాని అల్లామా ఇబ్నే ఇస్‌హాఖ్ నుండి సేకరించిన హదీస్‌లో మాత్రం అక్బాలో పాల్గొను అనుచరులలో వీరు లేరని లేదా వీరి ప్రస్తావన చేయలేదని గలదు.

హ్రజత్ ఖతాదా (రజి) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిర్ణయించిన విల్లుకారులలో ఒకరు. బదర్, ఉహద్, ఖందఖ్ యుద్ధాలలో మరియు తరువాత జరిగిన యుద్ధాలలో వీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొన్నారు. ఉహద్ యుద్ధము రోజున వీరి కంటిపై బాణము గ్రుచ్చుకొని కనుపాప బయటికి వచ్చినది. అప్పుడు వీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకొని ఓ రసూలుల్లాహ్! నా కంటికి బాణము గ్రుచ్చుకొనగా నా కంటి పాప బయటికి వచ్చినది, నేను నా భార్యను చాలా అమితముగా ప్రేమిస్తుంటాను. ఒకవేళ ఆమే నా ఈ కన్నును ఈ విధముగా చూసినచో నన్ను ఎక్కడ అసహించు కుంటుందో అనే భయం నన్ను పట్టుకుందని విన్నవించుకొనిరి. మరల వారే స్వయముగా ఇలా తెల్పిరి. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నా కనుపాపను తమ చేతులతో పట్టుకొని దాని స్థానంలో పెట్టగా అది దాని సరైన స్థానంలో ఇమిడిపోయినది. ఫలితముగా తిరిగి చూపు రావడం జరిగింది. వృద్ధాప్యంలో కూడ నా రెండు కన్నులలో ఈ కన్ను చూపే చాలా ఎక్కువగా స్పష్టముగా ఉండేది. మరొక కథనములో ఈ విధముగా గలదు. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ కంటికి తమ ఉమ్మును అంటించినారో ఆ కన్ను రెండు కన్నులలో కన్న ఎక్కువ చూపుగలదిగా మారినది. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 239, .....ఖతాదా బిన్ నుమాన్, ) ఉసదుల్ ఘాబా సంపుటి 4, పుట 370-371)

మరల హ్రజత్ ఖతాదా (రజి) ఇట్లనిరి. వారే స్వయముగా తమ ఘటణను గూర్చి ఇక్కడ వివరముగా తెలుపడం జరిగింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఒక విల్లును బహుకరించగా ఉహద్ యుద్ధము రోజున హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ విల్లును నాకు ఇచ్చినారు. దాని ద్వారా నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు నేను బాణాలు వేసేవాడిని. అలా కొంత సేపటికే ఆ విల్లు యొక్క దారం తెగిపోయినది. అయినా కూడ నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎదురుగానే కదలకుండా నిలబడి పోయాను. సాధారణముగా ఈ ఘటణలో హ్రజత్ తల్హా (రజి)ను గూర్చి ప్రస్తావించడం జరుగుతుంది. వీరి ప్రస్తావన కూడ గలదు. నేను ఎదురుగానే నిలబడి యున్నాను. ఎప్పుడైన ఎక్కడి నుండైన బాణాము వచ్చినప్పుడు నేను దానిని అడ్డుకొనుటకు నా తలను అడ్డుగా

పెట్టేవాడిని. ఫలితముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభప్రదమైన ముఖానికి ఢాలుగా ఉండాలని ఉండేవాడిని. ఆ సమయంలో నా వద్ద ఎలాంటి బాణాలు లేకుండెను. ఆ సమయంలోనే ఒక బాణము వచ్చి నా కంటికి తగిలినది. ఫలితముగా నా కంటి కనుపాప బయటికి వచ్చినది. వాటి సంబంధిత నరాలు చెల్లాచెదు రయ్యాయి. ఆ దాడి జరిగినప్పుడు ఈ నరాలు చెల్లా చెదురైనవి. మరల వారిట్లనిరి. అప్పుడు నేను నా కనుపాపను నా చేతిలో పట్టుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నాను. సమీపంలో ఉన్నందున త్వరలోనే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొనిరి. నా చేతిలో కనుపాపను చూడగానే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కన్నుల నుండి కన్నీరు కారినవి. అప్పుడు ఇలా దుఆ చేసిరి. ఓ అల్లాహ్! ఖతాదా తన ముఖము ద్వారా నీ ప్రవక్త ముఖమును కాపాడినాడు. కావున నీవే అతని కన్నును రెండు కన్నులలో కన్న ఎక్కువ బలమైనదిగా, ఎక్కువ చూపునిచ్చునదిగా చేయుము. ఫలితముగా ఆ కన్ను రెండవ కన్ను కన్న ఎక్కువ బలంగా అందముగా, ఎక్కువ చూపు గలదిగా నిలిచినది. (అల్ ముఅజమిల్ కబీర్అత్తిబ్రాని సంపుటి 19, పుట 8)

స్వయముగా వారు ప్రస్తావించిన చోట భార్య ప్రేమ విషయమును అనగా తన భార్య తన పట్ల అయిష్టతను కనబర్చుతుందని ప్రస్తావించలేదు. ముందుగా ప్రస్తావించబడిన సంఘటనను చరిత్రకారులు వ్రాసినారు. ఆ ఘటనలో ఆసక్తి కల్పించుటకై ఉండవచ్చును లేదా కల్పితముగా వ్రాయవచ్చును. మొత్తానికి వారు స్వయముగా ప్రస్తావించిన ఉల్లేఖనంలో భార్య ప్రేమను గూర్చిన అంశమే ఎక్కడ రాలేదు. యుద్ధంలో మాత్రము వారి కనుపాప బయటికి వచ్చినది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ కనుపాపను దాని పూర్వపు స్థానములోనే స్థిరపర్చగా వారి చూపు తిరిగి వచ్చినది. గతంలో కన్న ఎక్కువ చూపు కనిపించ సాగెను. ఈ కారణం చేతనే తరువాత కాలంలో హజ్రత్ ఖతాదా (రజి) జుల్ అయిన్ అనే పేరుతో పిలువ బడేవారు. అనగా కన్ను గలవారు అని అర్థం.

(అల్ అసాబ ఫితమీజ్, సంపుటి 2, పుట 345)

హజ్రత్ ఖతాదా (రజి) ఖందఖ్‌తో పాటు ఇతర యుద్ధాలన్నింటిలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారితో కలిసి పాల్గొనిరి. మక్కా విజయం సాధించిన రోజు బనూ జఫర్ తెగ వారి పతాకము హజ్రత్ ఖతాదా (రజి) చేతిలోనే గలదు. హజ్రత్ ఖతాదా (రజి) 65 సంవత్సరాల వయస్సులో హిజ్రి 23వ సంవత్సరం మృతి చెందినారు. హజ్రత్ ఉమర్ (రజి) మదీనాలో వారి జనాజ నమాజ్‌ను చదువించినారు. సమాధి చేయుటకు వారి సోదరులైన హజ్రత్ అబూ సయీద్ ఖుద్రి (రజి), ముహమ్మద్ బిన్ ముసల్మా (రజి) హారిస్ బిన్ ఖుజ్మా (రజి) సమాధిలోకి దిగినారు. మరొక కథనము ప్రకారం హజ్రత్ ఉమర్ (రజి) కూడ సమాధిలోకి దిగినారు. హజ్రత్ ఖతాదా (రజి) ఒక మనువడి పేరు ఆసిమ్ బిన్ అమ్రూ. ఇతను వంశ పార్యంపర్యమును గూర్చిన విజ్ఞానంలో నేర్పుగల వారు. తెగల వారి, జాతుల వారి వంశాలను గూర్చిన పరిజ్ఞానం వారికి ఉండేది. అల్లామా ఇబ్నే ఇస్‌హాఖ్ వీరి ద్వారనే అనేక కథనాలను పొందు పర్చిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 239), (ఉసదుల్ ఘాబా సంపుటి 4, పుట 372)(సీరతతుస్సహాబ సంపుటి 3, పుట 474)

మరొక కథనము ఈ విధముగా గలదు. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద ఒక విల్లు ఉండేది. దాని పేరు కుతూమ్. దానిని నబఅ అనే వృక్షముతో తయారు చేసినారు. విల్లులను ఈ వృక్షముతోనే తయారు చేసేవారు. ఆ విల్లు ఉహద్ యుద్ధము రోజున హజ్రత్ ఖతాదా (రజి) అధికముగా ఉపయోగించినందున విరిగిపోయినది.

(తారీఖ్ దమిష్క్..సంపుటి 4, పుట 148).

హజ్రత్ ఖతాదా బిన్ నుఅమాన్ రజియల్లాహు అనుహు ఇట్లనిరి. అన్సారులలో ఒక వంశమును బనూ ఉబైరఖ్ అని పిలిచేవారు. వారిలో ముగ్గురు సోదరులు గలరు. బిషర్, బషీర్, ముబష్షిర్. బషీర్ దాంబికుడు. కవితలు పాడేవాడు. ఆ కవితల ద్వారనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను అవమానించేవాడు. చెప్పుకోవడానికి ఇతడు ముస్లిమే అయినప్పటికి ఇతని నడవడిక మాత్రం అందుకు అనుగుణముగా ఉండేది కాదు. ఆపై వారిని ఫలాన ఫలాన అరబ్‌లు ఇలా అన్నారు అలా అన్నారు అని మాట మార్చేవాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు అతడు పాడే పద్యాలను విని దేవుని ప్రమాణం! ఈ పద్యం ఆ దుష్టుడే తయారు చేసి ఉండవచ్చునని అనుచరులు పలుకేవారు. అనగా ఇబ్నే ఉబేరఖ్‌యే ఈ పద్యాన్ని కట్టినాడని అనేవారు. వారు మూర్ఖత్వపు కాలంలో, ఇస్లాం కాలంలో పేదవారిగానే, ఆకలి దప్పికలతోనే ఉండేవారు. వారిలో ఎలాంటి మార్పు రాలేదు. పనులు చేసేవారు కాదు, లేదా కష్టపడే వారు కాదు. ఈ కారణం చేత వారు చాలా పేదవారిగానే ఉండేవారు. మరల వారిట్లనిరి. మదీనాలో అహారముగా కేవలం ఖర్జూర పండ్లను, జొన్నలను మాత్రమే ఉపయోగించేవారు. ఎవరైన ధనికులైనచో, వ్యాపారులు సిరియా నుండి తెల్లని పిండిని తీసుక వచ్చేవారు. ధనికులు ఆ తెల్లని పిండిని వారి నుండి కొనుగోలు చేసేవారు. దానిని తమ ఆహారముగా ఉపయోగించుకునేవారు. కాని వారి పిల్లలు మాత్రం ఖర్జూర పండ్లను మరియు జొన్న రొట్టెలను మాత్రమే ఆహారముగా తీసుకునేవారు. ఒకసారి ఒక వ్యాపారస్తుడు సిరియా నుండి రాగా,మా పిన్నాన్న రిఫాఅ బిన్ జైద్ కొంత తెల్లని పిండి గల బస్తాను మరియు మరి కొంత మెత్తటి పిండి గల బస్తాలను కొనుగోలు చేసిరి. వాటిని తమ గోదాములలో నిల్లం ఉంచిరి. ఆ గోదాములలోనే ఆయుధాలు మరియు బల్లెములు, ఖడ్గములు మొ॥నవి నిల్వ చేయడం జరిగింది. ఆ గోదాములో దొంగలు పడి మా పిన్నాన్నపై దౌర్జన్యం చేశారు. గోడను కూల్చి దొంగలు లోనికి వెళ్ళిరి. ధాన్యమును ఆయుధాలను అన్నింటిని దొంగిలించుకపోయారు. మేము మా వీదిలో అందుకు తగిన ఆనవాళ్ళను అన్వేషించుటకు ప్రయత్నించాము, దొంగలను గూర్చి ఆరా తీసాము. అందుకు కొందరు మేము బనూ ఉబైరఖ్ వారిని ఈ రోజు రాత్రి వంటలు వండడం ను చూశాము. బహుశా మా అంచన ప్రకారం వారు మీ ఆహార ధాన్యలతోనే వండుగా చేసుకుంటున్నటున్నారు. అనగా దొంగ తనం చేసిన ధాన్యమును వంటలు వండుకొని తినుచున్నారు. మేము మా వీదిలో దొంగల గూర్చి తెలుసుకొను చుండగా అబూ ఉబ్రైఖ్ ఇట్లనెను. అల్లాహ్ ప్రమాణం! మాకు మీ లబీద్ బిన్ సుహైల్‌యే దొంగని పిస్తుంది. ఇతరుల పేరు చెప్పారు. మరల వారిట్లనిరి. లబీద్ మాలో ఒక సత్పురుషుడు, ఉత్తమ ముసల్మానుడు. బనూ ఉబ్రేఖ్ వారు తనపై దొంగతనం మోపారని తెలియగానే లబీద్ తన ఖడ్గం చేత బూని వారిని హతమార్చుటకు బయటికి వచ్చెను. నేను దొంగనా! అని ప్రశ్నించెను. అల్లాహ్ ప్రమాణం! నా ఖడ్గం మీ మధ్యలో ఉన్నది. మీరు ఆ దొంగను గూర్చి పూర్తి అన్వేషణ చేయండి. ఇకపై ఎవరు దొంగ అనే విషయం తెలిపోతుంది అని కోపంగా తెలిపెను. అందుకు ప్రజలు మిత్రుడా మీరు మీ ఖడ్గాన్ని దూరం పెట్టుకొనుడు. మీరు దొంగ కాదు. మీరు సత్పుర్షులు అనే విషయం మాకు కూడ తెలుసు. మేము మా వీదిలో మళ్ళీ అన్వేషణ ప్రారంభించాము. బనూ ఉబ్రేఖ్ లే దొంగలు అని తెల్పుటలో మాకు ఎలాంటి అనుమానం లేకుండెను. మా పిన్నాన్న ఇలా అనెను. ఓ నా సోదరుడి కుమారుడా! ఒకవేళ నీవు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వెళ్ళి నాకు జరిగిన అన్యాయంను గూర్చి చెప్పిన కూడ నా ధనం నాకు లభించును. హజ్రత్ ఖతాదా బిన్ నుఅమాన్ (రజి) మరల ఇట్లనిరి. నేను ఆ మాట విని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నాము. ఆపై రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో మనవారే మనలోని ఒక కుటుంబంపై దౌర్జన్యం చేశారని విన్నవించుకున్నాను. వారు మా పిన్నాన్న రాఫిఅ బిన్ జైద్ (రజి) ఇంటికి కన్నం వేశారు. వారి గోదాంలో దొంగతనానికి పాల్పడుతూ ఆయుధాలను, ధాన్యాన్ని ఎత్తుకెళ్ళారు. కావున మా ఆయధాలు మాకు తిరిగి లభించాలని, ఇకపోతే ధాన్యము విషయానికి వచ్చినచో మాకు ఆ ధాన్యపు అవసరము లేదని మేము విన్నవించు కుంటున్నాము అని తెల్పిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషయంలో నేను ఒక ఆలోచన చేసిన తరువాత తీర్పు నిచ్చెదనని సమాధానమిచ్చిరి. ఈ విషయం బనూ ఉబ్రేఖ్ తెలియగానే వారు తమ కుల పెద్ద మనిషి వద్దకు వెళ్ళిరి. ఆ పెద్ద మనిషి పేరు అసీర్ బిన్ అర్వా. వారందరు ఈ విషయంపై ఒక చర్చ జరిపించి ఈ వీదిలో ఉన్న వారందరు ఒక నిర్ణయానికి వచ్చారు. వారందరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకొని ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్! ఖతాదా బిన్ నుఅమాన్ మరియు వారి పిన్నాన్న ఇరువురు కలసి మా కుటుంబీకులలోని ఒక కుటుంబంపై వారు మంచి వారైనప్పటికి, ముసల్మానులైనప్పటికి, ఎలాంటి అధారము, సాక్ష్యము లేకుండా దొంగతనం అంటగట్టారు. ఖతాదా(రజి) మరల ఇట్లనిరి. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి మరల చేరుకోని హుజూర్ (స) ఈ విషయమై

సంభాషించాను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాతో మీరు ఎలాంటి ఆధారాలు, సాక్ష్యాలు లేకుండా ఒక కుటుంబంపై ఆరోపణలు చేశారు. వారు ముసల్మానులని, మంచి వారని కూడ తెలుపడం జరిగింది. ఖతాదా (రజి) మరల ఇట్లనిరి. నేను హుజూర్ (స) నుండి సెలువు తీసుకొని తిరిగి వచ్చాను. వీరు చాలా సత్పుర్షులు , సద్భావన గలవారు. ఇంటికి తిరిగి వచ్చి ఇలా అనిరి. నేను నా సంపదలో నుండి కొంత ధనాన్ని వదులుకున్నా సరిపోయేది. కాని ఈ విషయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద ఫిర్యాదు చేయకుండా ఉంటే బాగుండేది అని భావించితిని. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మాటలు విన్న తరువాత నేనే అనవసరముగా వారిని ఇబ్బందికి గురి చేశాను అని భావించాను. ఒకేవళ నా సొత్తు పోయినను నాకు ఎలాంటి బాధ ఉండేది కాదు. కాని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం నా వలన బాధ పడేవారు కాదు. ఆ తరువాత నా పిన్నాన్న నా వద్దకు వచ్చి ఇట్లనిరి. ఓ నా సోదరుడి కుమారుడా! ఈ విషయంలో నీవు ఇప్పటి వరకు ఏమి సాధించావు అని ప్రశ్నించిరి. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాకు ఇచ్చిన సమాధానమును నేను నా పిన్నాన్నకు కూడ వినిపించాను. అప్పుడు నా పిన్నాన్న నాతో అల్లాహ్‌యే మనకు సహాయం చేయును అని సమాధానమిచ్చెను. మా ఈ ఘటణ జరిగి కొన్ని రోజులే అయింది. అంతలోనే పవిత్ర ఖుర్‌ఆన్‌లోని ఈ సూక్తి అవతరించినది. ఇన్నా అన్‌జల్‌నా ఇలైకల్‌కితాబ బిల్ హఖ్ఖి లి తహకుమా బైనన్నాసి బిమా అరాక అల్లాహు వలా తకూను లిల్ ఖాయినీన ఖసీమా (నిసా: 106) అనగా మేము నిశ్చయముగా నీవైపు ఒక గ్రంథాన్ని సత్యతతో అవతరింప జేశాము. తద్వారా నీవు ప్రజల మధ్య అందుకు అనుగుణముగా తీర్పునిచ్చెదవు. అల్లాహ్ నీకు నచ్చజెప్పిన విధముగా మోసం చేయువారి పక్షాన వాధించు వారిగా నిలువకుము. మోసగాళ్ళ అనగా ఇక్కడ అబూ ఉబ్రేఖ్. ఆ తరువాత వస్తఘ్‌ఫిరుల్లాహ్ అని గలదు అనగా నీవు క్షమాపణలను కోరుకో ఇన్నల్లాహ్ కానా ఘఫూరుర్రహీమ అనగా నిశ్చయముగా అల్లాహ్ తాలా క్షమించువాడు. కరుణామయుడు. మరల అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపెను. వలా తుజాదిల్ అనిల్లజీన యఖ్‌తానూన అన్‌ఫుసహుం ఇన్నల్లాహ్ లా యుహిబ్బు మన్ కాన ఖవ్వానన్ అసీమా యస్తఖ్‌ఫూన మినన్నాసి వలా యస్తఖ్‌ఫూన మినల్లాహి వ దీహుటవ మఅహుం ఇజ్ యుబయ్యితూన మాలా యర్జా మినల్ ఖౌలి వకానల్లాహు బిమా యఅమలూన ముహిత హా అన్‌తుం హాహులాహి జాదల్‌తుం అన్‌హుం ఫిల్ హాయతిద్దునియా ఫమన్ యుజాదిలుల్లాహ్ అన్‌హుం యౌమల్ ఖియామతి అమ్ మన్ యకూను అలైహి వకీలా వమన్ యఅమలు సుఅన్ అవ్ యజ్‌లిమ్ నఫ్‌సహు సుమ్మ యస్తఘ్‌ఫిరిల్లాహ్ యజీదుల్లాహ్ ఘఫూరుర్రహీమా (నిసా 108-111)

అనగా నీవు మోసం చేయువారి పక్షాన వాధించకుము. వారు తమ ఆత్మవంచన చేసుకునుచున్నారు. నిశ్చముగా అల్లాహ్ తాలా మోసము చేయువారిని పాపత్ములను ఇష్టపడడు. వారు ప్రజల నుండి దాక్కుంటారు. వాస్తవానికి అల్లాహ్‌తో దాక్కునలేరు. అల్లాహ్ వారిని చూచుచున్నాడు. వారు రాత్రి వెళలో చెడు మాటాలు మాట్లాడుతూ గడుపుతారు. అల్లాహ్ వాటిని ఇష్టపడడు, పైగా అల్లాహ్ తాలా వారిని చుట్టు ముట్టును. చూడండి మీరు ఈ ప్రపంచములో వారి పక్షమున వాధిస్తుంటారు కాని ప్రళయ దినమును వారి పక్షమున అల్లాహ్ తాలాతో ఎవరు వాదించెదరు. వారికి ఎవరు సహకరించెదరు. ఎవరు తప్పు పని చేసినను లేదా తనపై తానే దౌర్జన్యము చేసుకున్నను. అలాంటి వారు అల్లాహ్‌ను క్షమాపణలు కోరవలెను. వారు అల్లాహ్‌ను క్షమించువాడిగా, కరుణామయుడిగా పొందెదరు. మరల అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపెను. వమన్ యక్సిబ్ ఇస్‌మన్ ఫ ఇన్నమా యక్‌సిబుహు అలా నఫిసిహి వకానల్లాహు అలీమన్ హకీమ. వమన్ యక్‌సిబ్ ఖతీఅతన్ అవ్ ఇస్‌మన్ యర్మి బిహి బరీఅన్ ఫఖదితమల బుహ్‌తానన్ వ ఇస్‌మన్ ముబీనా (నిసా 112-113) అనగా ఎటవరైన పాపము చేసినచో నిశ్చయముగా అతడు దానిని తనకు వ్యతిరేకముగానే పొందును. అల్లాహ్ నిశ్చయముగా పరిపూర్ణ జ్ఞానంను కల్గినవాడు, వివేకవంతుడు. మరెవరైన తప్పు చేసినచో లేదా పాపము చేసినచో ఆపై ఒక అమయకునిపై ఆ నేరం మోపినచో అతడు చాలా పెద్ద తప్పు చేసిన వాడగును స్పష్టమైన పాపము చేసిన వాడగును. ఈ సూక్తి బనూ బరేఖ్‌ను గూర్చి సంకేతమునిస్తున్నదని అర్థం. వారు ఈ దొంగతనం లబీద్ బిన్ సుహైల్ చేశాడని ఆరోపణలు చేశారు. మరల అల్లాహ్ తాలా ఇట్లనెను. వలౌల ఫజులుల్లాహి అలైక వరహ్మతహు లహమ్మత్ తాహిఫతున్ మిన్‌హుం అన్ యుజిల్లుక వమా యుజిల్లూన ఇల్లా అనుఫుసహుం వమా యజుర్రునక మిన్ షైన్ వ అన్‌జలల్లాహు అలైకల్ కితాబ వల్ హిక్‌మత వ అల్లమక మాలం తకున్ తఅలము వకాన ఫజులుల్లాహి అలైక అజీమ . లా ఖైర ఫి కసీరిన్ మిన్‌నజ్వాహుం ఇల్లా మన్ అమర బిసదకతిన్ అవ్ మాఅరుఫిన్ అవ్ ఇస్‌లాహిన్ బైనన్నాసి వమన్ యఫ్‌అల్ జాలికిబ్‌తిఘాఅ మర్జాతిల్లాహి ఫతౌఫ నూతీహి అజ్‌రన్ అజీమా (నిసా: 114-115) ఒకవేళ నీపై అల్లాహ్ కరుణా కటాక్షములు లేకున్నచో వారు తప్పకుండా నిన్ను మార్గభ్రషుడిని చేయుదురు. కాని వారు తమకు తామే కాకుండా మరెవరిని మార్గభ్రష్టులను చేయలేరు. వారు నీకు ఎన్నటికి ఎలాంటి నష్టమును చేకూర్చలేరు. అల్లాహ్ నీపై గ్రంథమును వివేకమును అవతరింపజేసెను. నీకు తెలియని ఎన్నో విషయాలను అతడు నీకు నేర్పించెను. నీపై అల్లాహ్ అనగ్రహము అధికముగా గలదు. వారు చేయు అనేక రహాస్య మంతనాలలో ప్రయోజనం చేకూర్చు ఒక విషయము కూడ లేదు. ఏదేని దాన ధర్మాలు లేదా మంచి మాటలు పలుకడం తప్ప. లేదా ప్రజల మధ్య సంస్కరణ కార్యక్రమాలు చేపట్టును. అల్లాహ్ అనుగ్రహపు ప్రీతి పొందాలని ఇలా చేయు ప్రతి ఒక్కరికి మేము ఒక గొప్ప బహుమానంతో సత్కరించెదము.

మొత్తానికి ఈ సూక్తులకు ఇతర అర్థాలు కూడ గలవు. కాని ఒకవేళ ఈ విషయంను గూర్చి అర్థాలు తీసుకున్నచో కొంత కాలం తరువాత మా విషయంలో ఈ సూక్తులు అతరించ బడ్డాయి అనే ఆలోచనలు కలిగాయి. అల్లాహ్ తాలా ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు పూర్తి వాస్తవాన్ని తెలియ పర్చెను. ఆ తరువాత ఈ సూక్తులు ఎలాంటి ప్రభావమును చూపాయనగా, ఈ సూక్తులు అవతరించగానే బనే ఉబ్రేఖ్ ఎవరైతే దొంగ తనం చేశారని భావించడం జరిగిందో ఇది మనలను గూర్చియే అవతరించిన సూక్తులని అర్థం చేసుకున్నారు. ఫలితముగా వారు తమ దొంగ తనంను స్వీకరించారు. ఆయుధాలను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తీసుకవచ్చారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఆయుధాలను రిఫాఅ బిన్ జైద్‌కు తిరిగి ఇచ్చివేసిరి. హ్రజత్ ఖతాదా (రజి) మరల ఇట్లనిరి. మా పిన్నాన్న ముసలివాడు. వారు ఇస్లాం స్వీకరించుటకు ముందే మూర్ఖత్వపు కాలంలో వారి చూపు మందగించినది. వారి విశ్వాసంలో ఏదైన లోపం ఉన్నదని నేను భావించేవాడిని. అనగా పేరుకు ఇస్లాంను స్వీకరించాడు, ముస్లిం అనిపించుకున్నాడు కాని విశ్వాసం మాత్రం బలహీనముగా ఉంటుంది అని భావించెను. కాని ఆ దొంగల నుండి వారి ఆయుధాలు వారికి తిరిగి ఇచ్చినప్పుడు, వాటిని నేను నా పిన్నాన్న వద్దకు తీసుకవెళ్ళినప్పుడు వారు ఓ నా సోదరుని కుమారుడా! వాటిని నేను దైవ మార్గములో అంకితం చేయుచున్నాను అని తెలిపెను. అప్పుడు నేను నా పిన్నాన్న విశ్వాసం చాలా గట్టిగానే ఉన్నదని నేను భావించ సాగాను. అనవసరంగా నేను వారి విశ్వాసాన్ని అనుమానించాను.

పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క పై సూక్తులు అవతరించినప్పుడు వారిలో ఒకరైన బషీర్ ఇతని గూర్చి దాంబికుడు అనే అనుమానం గలదని ముందు ప్రస్తావించబడింది. అతడు వెళ్ళి అవిశ్వాసులలో చేరిపోయెను. సులాఫా బిన్త్ సఅద్ వద్దకు చేరి నిలబడెను. ఆ సమయంలో అల్లాహ్ తాలా ఈ సూక్తిని అవతరించెను. వమన్ యుషాకికిర్రసూల మిన్ బాది మా తబయ్యన లహుల్ హుదా వ యత్తబిహు ఘైర సబీలిల్ మూమినీన నువల్లిహి మ తవల్లా వనుస్లిహి జహన్నమ వ సఅత్ మసీర ఇన్నల్లాహ్ యఘ్‌పిరు అయ్ యుష్‌రిక బిహి వ యఘ్‌ఫిరు మా దూన జాలిక లిమన్ యషాహు వమన్ యుష్రిక్ బిల్లాహి ఫఖద్ జల్లా జలాలన్ బయీద ( నిసా 116-117)

అనగా ఎవరైతే రసూలుల్లాహ్‌ను వ్యతిరేకించెదరో అది కూడ సత్యం వారిపై బహిర్గతమైనప్పుడు విశ్వాసుల విధానమును కాకుండా మరొక విధానమును అనుసరించినప్పుడు అతడు నడుస్తున్న మార్గం వైపు అతనిని వెళ్ళనిచ్చెదము. అలా అతనిని మేము నరకంలో పడవేయుదుము. అది చాలా భయంకరమైన స్థావరము. అతనికి సాటిని కల్పించినవారిని అల్లాహ్ నిశ్ఛయముగా ఎన్నడు క్షమించడు. ఆ ఒక్కటి కాకుండా ఇతరములన్నింటిని అతడు తాను కోరిన వారిని క్షమించును. ఎవరైతే అల్లాహ్‌కు సాటిని కల్పించెదరో వారు నిశ్చయముగా దూరపు మార్గభ్రష్టత్వంతో పడిపోయారు.

ఎప్పుడైతే బషీర్ సులాఫా అనే అన్యారాధుడి వద్దకు చెరి ఇస్లాంను

వీడినాడో అప్పుడు హ|జత్ హస్సాన్ బిన్ సాబిత్ (రజి) అతనిని గూర్చి కొన్ని పద్యాలు పలుకెను. ఈ పద్యాలు విన్న తరువాత సులాఫా బిన్ సఅద్ బషీర్ సామాగ్రిని తన తలపై పెట్టుకొని ఒక మైదానంలోకి వెళ్ళి వాటిని విసిరి వేసెను. ఆపై బషీర్‌తో ఆమే నీవు నాకు హస్సాన్ పద్యాలను బహుమానంగా ఇస్తావా అని మందలించెను. అనగా అతడు నీవలనే నన్ను అవమానించుతూ పద్యాలు వ్రాసినాడు అని ఆవేశం చెందెను. ఫలితముగా మేము వాటికి అనుగుణమైపోయాము. నీతో మాకు ఎలాంటి ప్రయోజనం లేదని వెళ్ళగొట్టెను. (సునన్ తిర్మిజి, బాబ్ తఫ్సీరుల్ ఖురాన్ నిసా హదీస్ 3036) అందుకోసమే నేను నా సామాగ్రిని నా వద్ద ఉంచుకోను అని పడవేసెను. ఇది ఒక దాంభికుని లేదా అన్యారాధుని శిక్ష.

మరల హ|జత్ అబూ సయీద్ ఖుద్రి (రజి) ఇలా ఉల్లేఖించిరి. హ|జత్ ఖతాదా బిన్ నుఅమాన్ (రజి) ఒక సందర్భములో సూరాయే ఇఖ్లాస్‌ను పఠిస్తూనే రాత్రియంతయు గడిపెను. అనగా రాత్రియంతయు ఇఖ్లాస్ అధ్యాయమును పఠిస్తూ గడిపెను. ఈ విషయమును రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద ప్రస్తావించినప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఎవరి చేతిలో నా ప్రాణము ఉన్నదో ఆ దేవుని ప్రమాణ పూర్తిగా తెల్పుచున్నాను. ఇఖ్లాస్ అధ్యాయము ఖుర్‌ఆన్ షరీఫ్ యొక్క సగ భాగము లేదా మూడవ వంతుతో సమానమని తెల్పిరి.

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, పుట 42, హదీస్ 11131)

పైన కూడ వీరు ఈ విషయాన్నే ప్రస్తావించారు. అనగా అల్లాహ్ తాలా ఏకేశ్వరవాధమే నిజమైన ఖుర్‌ఆన్. పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విషయమును గూర్చియే గలదు.

అబూ సల్మా ఇలా ఉల్లేఖించిరి. హ|జత్ అబూ హురైర(రజి) మాకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హదీస్‌లను వినిపించేవారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మాకు ఇలా సెలివిచ్చారు. జుమా రోజు ఒక ఘడియ వచ్చును. ఒకవేళ ఆ సమయంలో ఏ ముసల్మానుడైన నమాజ్ సల్పుచున్నచో అల్లాహ్‌ను క్షేమమును యాచించుచున్నచో అతనికి అది తప్పకుండా దొరుకును. హ|జత్ అబూ హురైరహ్ (రజి) ఆ సమయంను గూర్చి సంజ్ఞ చేస్తూ ఆ సమయం చాలా తక్కువగా ఉండును అని తెల్పిరి. హ|జత్ అబూహురైరహ్ (రజి) మృతి చెందిన సమయంలో నా మనస్సులో ఒక ఆలోచన తట్టెను. దేవుని దయ వలన నేను ఇప్పుడు హ|జత్ అబూ సయీద్ ఖుద్రి (రజి) వద్దకు వెళ్ళి వారిని ఆ సమయంను గూర్చి అడిగి తెలుసుకోవలెను. బహుశా వారికి ఆ సమయంను గూర్చి తెలిసి ఉండవచ్చును. కావున ఆ క్రమములోనే నేను ఒకసారి వారి వద్దకు వెళ్ళాను. ఆ సమయంలో వారు కర్రలను చక్కగా సర్దుతుండెను. నేను వారితో ఇలా అడిగాను. ఓ అబూ సయీద్! మీరు సరి చేయుచున్న ఈ కర్రలు ఏం ప్రయోజనాన్ని చేకూర్చుతాయి?. అందుకు వారు ఈ కర్రలలో అల్లాహ్ తాలా మా కొరకు శుభములను కల్పించినాడు. రసూలుల్లాహ్ సల్లల్లహు అలైహి వసల్లం ఈ కర్రలను చాలా ఇష్టపడేవారు. వాటిని చేతి కర్రలుగా వాడుకునేవారు. మేము ఈ కర్రలను చక్కగా చేసి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తీసుకవెళ్ళేవారము. మరల ఇట్లనిరి. ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిద్‌లో ఖిబ్లా వైపు ఉమ్ము పడి ఉండడాన్ని చూశారు. ఎవరో మస్జిద్ వైపు ఉమ్మినారు. ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద వారు చక్కగా చేసిన కర్రలలోని ఒక కర్ర గలదు. అప్పుడు హుజూర్ (స) ఆ కర్రతో ఆ ఉమ్మును ప్రక్కకు నెట్టుచూ ఇట్లనిరి. మీలో ఎవరైన నమాజ్ చేస్తున్న వేళలో వారి ముందు మీరు మస్జిద్‌లో ఉమ్మి వేయకుము. ఎందుకనగా నమాజ్ చేయువారి ముందు వారి దైవం ఉండును. వారు అల్లాహ్ సన్నిధిలో మోకరిల్లుచున్నప్పుడు మీరు వారి ముందు ఉమ్మివేయకుము. బహుశా ఆసమయంలో పూర్తిగా ఆదేశాలు అవతరించి ఉండక పోవచ్చును. అందుకే ఈ కథనములో ఎడమవైపు గాని కాళ్ళ క్రింది భాగంలో గాని ఉమ్మివేయుము అని ఆదేశించడం జరిగింది. ఆకాలంలో మట్టితో మస్జిద్‌ను అలికేవారు కావున తరువాత ఆ ఉమ్మును శుభ్రము చేసేవారు లేదా దానిపై మరల మట్టిపోసి అలుకేవారు. అందుకోసమే క్రింద ఉమ్మివేయుము అని ఆదేశించడం జరిగింది. కాని తరువాత కాలంలో పూర్తి ఆదేశాలు అవతరించిన తరువాత పేర్కొనబడిన ఉల్లేఖనంలను చూసినచో మీ దుప్పటి అంచుతో శుభ్రము చేసుకొనుము అని ఆదేశం గలదు. చీమిడిని గాని, ఉమ్మును గాని తీయవలసి వచ్చినచో మీ దుప్పటితోనే తీసివేయుము అని ఆదేశించడం జరిగింది. ఎందుకనగా నేడు చేతి రుమాలు మరియు టిష్యూ పేపర్లు గలవు. మస్జిద్‌లో జానిమాజ్‌లను పరుస్తారు. కావున వాటి క్రింది ఉమ్మివేయవచ్చును అని పై హదీస్ అర్థం ఏమాత్రం కాదు. ఆకాలంలో ఒక తాత్కాలిక ఆదేశం అది. ఆ తరువాత వారు ఎంతో స్పష్టముగా ఆ ఆదేశమును గూర్చి వివరించడం జరిగింది. ఒకవేళ చీమిడి తీయవలసి వచ్చినచో లేదా ఉమ్మ వలసి వచ్చినచో ముందుగా దుప్పటితో తీసుకొని ఆతరువాత దానిని బయట పడేయాలి.

మరల ఉల్లేఖుడు ఈ విధముగా తెలిపెను. ఆ రోజు రాత్రి చాలా వర్షం కురిసింది. ఇషా నమాజ్ చదువించుటకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిద్‌కు వచ్చినప్పుడు ఒక్కసారిగా మెరుపు మెరిసినప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చూపు ఒక్కసారి హ|జత్ ఖతాదా బిన్ నూఅమాన్‌పై పడింది. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఓ ఖతాదా! ఇంత రాత్రి వేళ నీవు ఏమి చేయుచున్నావు? అని ప్రశ్నించిరి. అందుకు ఖతాదా (రజి) ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ రోజు నమాజ్‌కు చాలా తక్కువ మంది వస్తారని నాకు ముందే తెలుసు. వర్షం కురుస్తుంది. మెరుపు మెరుస్తుంది. కావున నేను నమాజ్‌లో పాల్గొనాలని ముందుగా వచ్చాను. అని సమాధానమిచ్చిరి. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితోనీవు నమాజ్ చదువిన తరువాత నేను నీ ముందు నుండి వెళ్ళువరకు అక్కడే వేచి ఉండుము అని సూచించిరి. కావున నమాజ్ చదువిన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హ|జత్ ఖతాదా (రజి)కు ఒక కర్రను ఇస్తూ ఈ కర్ర నీకు పది అడుగుల ముందు వరకు పది అడుగుల వెనుక వరకు వెలుగు నిస్తుంది. ఆ తరువాత నీవు నీ ఇంటికి చేరుకున్న తరువాత దీనిని ఒక మూలకు పెట్టునప్పుడు ఒక నీడ మాట్లాడుటకు ప్రయత్నించును కావున అది మాట్లాడుటకు ముందే దానిని ఈ కర్రతో కొట్టుము. ఎందుకనగా అది షైతాన్. కావున ఖతాదా (రజి) అలాఏ చేసేవారు. అబూ సయీద్ (రజి) మరల ఇట్లనిరి. అందుకోసమే మేము ఈ కర్రలను అధికముగా ఇష్టపడేవారు. ఈ కర్రలను ఆం హ|జత్ సల్లల్లాహు అలైహి వసల్లం మాకు ఇచ్చేవారు. మేము వారికి ఈ కర్రలను చక్కగా చేసి ఇచ్చేవారము. వీటిని హుజూర్ (స) అమితముగా ఇష్టపడేవారు. వీటిని తిరిగి ఇచ్చేవారు. లేదా బహుమానంగా ఇతరులకు బహుకరించేవారు. ఈ కర్రలలో చాలా శుభములు గలవు. కావున వీటిని మేము జోడిస్తున్నాము అని సమాధాన మిచ్చిరి.

మరల అబూ సల్మా ఇట్లనిరి. మరల నేను ఇలా విన్నవించుకొంటిని. ఓ అబూసయీద్ (రజి)! హ|జత్ అబూ హురైర (రజి) మాకు ఒక హదీస్‌ను వినిపించేవారు. అదేమనగా జుమా రోజున ఒక ఘడియ వస్తుంది. ఈ విషయమును గూర్చియే తెలుసుకొనుటకు వెళ్ళిరి. కాని అప్పటికే కర్రలను చక్కగా చేయుచున్నందున వాటి ప్రస్తావన కూడ మధ్యలో వచ్చింది. కావున మరల వారు తమ అసలు ప్రశ్నవైపు వస్తూ ఇట్లనిరి. అబూహురైరహ్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. జుమా రోజు ఒక ఘడియా వస్తుంది. ఆ సమయంలో


ప్రవచనములు హ|జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

దుఆ ఆశించువారు

SUFI AHMAD Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

దుఆ ఆమోదించ బడుతుంది. కావున ఆ ఘడియా గురించి మీకేమైన తెలుసునా? అని ప్రశ్నించిరి. అందుకు వారు ఇట్లు సమాధాన మిచ్చిరి. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆఘడియాను గూర్చి ప్రశ్నించగా వారు (స) ఇట్లనిరి. ఆ ఘడియ గురించి ముందుగా నాకు తెలుపడం జరిగింది. కాని షబే ఖదర్ వలే ఈ ఘడియను కూడ నా నుండి మరిపించడం జరిగింది. అప్పుడు అబూ సల్మా మరల ఇట్లనిరి. అప్పుడు నేను అక్కడి నుండి లేచి హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ సలాం వద్దకు వచ్చాను. (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 4, పుట 165, హదీస్ 11647) (సహి బుఖారి కితాబుస్వలాత్, హదీస్ 408-409)

మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ లో జుమా రోజు వచ్చు ఘడియను గూర్చి పేర్కొనబడిన ఉల్లేఖనాలు భిన్నముగా గలవు. ఆ కథనాలు మూడు వేరు వేరు సమయాలకు చెందినవిగా గుర్తించడం జరిగింది. మొదటి కథనమేమనగా ఆ ఘడియా జుమా రోజున వస్తుంది. రెండవ కథనాల ప్రకారం ఆ ఘడియా జుమా చివరి సమయంలో వస్తుంది. మూడవ కథనాల ప్రకారం ఆ ఘడియ అసర్ నమాజ్ తరువాత వస్తుంది. కావున ఈ కథనాలన్నింటిని ఇక్కడ ప్రస్తావించడం జరుగుతుంది.

హ్రజత్ అబూ హురైర (రజి) ఇలా ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జుమా రోజును గూర్చి ప్రస్తావించిరి. అందులో ఒక ఘడియ వచ్చును. ఆ సమయంలో ఒక ముసల్మానుడు నమాజ్ సల్పుచున్నచో ఆ సమయంలో అతడు అల్లాహ్‌ను ఏమి కోరినను అల్లాహ్ తాలా దానిని నెరవేర్చును. హుజూర్ (స) ఆ ఘడియను గూర్చి ఆ సమయం చాలా తక్కువగా ఉండును. అనగా చిన్నగా ఉండును అని తెల్పిరి.

(సహి బుఖారి కితాబుల్ జుమా, హదీస్ 935)

మరల సహి ముస్లింకు చెందిన కథనము ఈ విధముగా గలదు. అబూబుర్దా బిన్ అబూ ముసా అష్రి (రజి) ఇలా ఉల్లేఖించిరి. వారిట్లనిరి. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ నాతో ఇట్లనిరి. నీవు నీ తండ్రిని జుమా రోజు వచ్చు ఘడియను గూర్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లుగా ఏమైన విన్నావా? అని ప్రశ్నించిరి. అందుకు వారు హాఁ నేను విన్నాను అని సమాధానమిచ్చిరి. వారుఇట్లనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతెల్పుచుండగా నేను ఇలా విన్నాను. ఆ ఘడియా ఇమాం కూర్చొని నమాజ్‌ను పూర్తి చేయు మధ్యలో వచ్చును.

(సహి ముస్లిం, కితాబుల్ జుమా, హదీస్ 853).

మరొక కథనము ఈ విధముగా గలదు. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ సలాం ఇలా తెల్పిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూర్చొని ఉండగా నేనొక సారి వారితో ఇలా విన్నవించుకొంటిని. మేము అల్లాహ్ గ్రంథములో జుమా రోజు ఒక ఘడియయ వచ్చునని తెలుసుకున్నాము. ఆ సమయంలో అల్లాహ్‌పై విశ్వాసం గలవారు అల్లాహ్‌తో కోరుకున్నది అల్లాహ్ నెరవేర్చునని విన్నాము. మరల అబ్దుల్లా ఇలా తెల్పిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నావైపు చూస్తూ సైగలు చేస్తూ ఇట్లనిరి. ఘడియలోని కొంత భాగం లేదా కొంత సమయం. అందుకు నేను హాఁ కొంత సమయం అని సమాధానం ఇచ్చాను. ఆ తరువాత మరల నేను ఇట్లు వేడుకొంటిని. ఆ ఘడియ ఎప్పుడు వస్తుంది?. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అది రోజు చివరి సమయంలో. అనగా పగలు ముగుస్తున్న సమయంలో. అందుకు నేను అది నమాజ్ సమయం కాదా? అని మరల ప్రశ్నించితిని. అందుకు వారు (స) ఎందుకు కాదు?. అని సమాధానమిచ్చిరి. ఒక విశ్వాసుడు నమాజ్ సల్పుతూ కూర్చొని, ఆ తరువాత నమాజ్ కొరకు వేచి యున్నచో అతడు నమాజ్‌లోనే ఉన్నట్లు.

(సునన్ ఇబ్నే మాజా, హదీస్ 1139)

నమాజ్ తరువాత కూడ వారు మస్జిద్‌లో కూర్చొని దైవ స్మరణ చేయుచున్నచో అది నమాజ్ స్థితిలోనే భావించబడును. అప్పుడు కూడ దుఆ పరిస్థితి కల్గుతుంది.

మరొక కథనము ఈ విధముగా గలదు. హ్రజత్ అబూహురైర (రజి) ఇలా ఉల్లేకించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. జుమా రోజు ఒక ఘడియ వచ్చును. ఒకవేళ ముసల్మానుడు ఆ సమయంను పొందినచో అల్లాహ్‌నుండి క్షేమమును కోరుకుంటున్నచో అతని ఆ కోరికను అల్లాహ్ తీర్చును. అది అసర్ నమాజ్ తరువాత వచ్చును.

(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 13, పుట 117, హదీస్ 7688)

ఇక్కడ జుమా రోజు అని గలదు. కాని అహ్మద్ బిన్ హంబల్‌లో మాత్రం అసర్ తరువాత అని గలదు. మరొక కథనము ఈ విధముగా గలదు. హ్రజత్ అబూ సల్మా ఆ ఘడియను గూర్చి ప్రశ్నించగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఆఖిరు స్సఆతిన్నారు. అనగా ఆ ఘడియ పగటి చివరి క్షణాలలో వచ్చును. (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ పుట 847-848)

ఈ విషయమును గూర్చి వివరిస్తూ హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఇలా తెల్పిరి. జుమా మరియు రమజాన్ మాసానికి ఒక పోలిక గలదు. అదేమనగా జుమా కూడ దుఆలను ఆమోదించు రోజు. రమజాన్ కూడ దుఆలను ఆమోదించు మాసం. జుమాను గూర్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. ఎవరైన నమాజ్ కొరకు మస్జిద్‌కు వచ్చి మౌనంగా దైవస్మరణలో లీనమై ఉండాలి. ఇమాం కోసం ఎదురు చూడవలెను. ఆ తరువాత శ్రద్ధతో జుమా ప్రసంగంను వినాలి. సామూహిక నమాజ్‌లో పాల్గొనాలి. అప్పుడే అతని కొరకు దేవుని శుభములు అవతరించును. అలాగే జుమా రోజు ఒక ఘడియ కూడ వచ్చును. ఆ సమయంలో మానవుడు ఏ దుఆ కోరుకున్నను అది ఆమోదించబడును.

మరల హ్రజత్ అబూహురైరహ్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జుమాను గూర్చి ప్రస్తావించిరి. అందులో ఒక ఘడియ వచ్చును. ముసల్మానుడు ఆ ఘడియలో నమాజ్ సల్పుచూ దేవుడిని ఏమైన కోరుకున్నచో అల్లాహ్ తాలా అతని కోరికను నెరవేర్చును. హుజూర్ (స) చేతులతో సంజ్ఞా చేస్తూ ఇలా అన్నారు. ఆ ఘడీయ చాలా తక్కువగా ఉండును. ఇది బుఖారి హదీస్. దీనిని గూర్చి ముందుగానే ప్రస్తావించడం జరిగింది. దీనిని కూడ హ్రజత్ అబూహురైరహ్ (రజి)యే ఉల్లేఖించిరి.

మరల వారిట్లు వ్రాసిరి. సృష్టి ధర్మము ప్రకారం ఈ హదీస్‌కు సరైన భావంను మనం కనుగోవాలి. అనగా కేవలం అల్లాహ్‌సాంప్రధాయం ప్రకారం మరియు దైవ చట్టం ప్రకారం ఉన్నటు వంటి దుఆలే ఆమోదించ బడుతాయి. ఇది ఒక అదృష్టమేగాని దీనిని పొందడం అంత సులువు కాదు.

జుమా సమయం రెండవ అజాన్ నుండి లేదా అంతకన్న కొంత ముందు నుండి ప్రారంభమై నమాజ్‌లోసలాం తెల్పు వరకు ఉంటుంది. ఒకవేళ ఈ రెండు సమయాలను కలిపినచో ఒకవేళ జుమా ప్రసంగం చిన్నదైనచో ఆ సమయం సుమారు అరగంట అవుతుంది. ఒకవేళ జుమా ప్రసంగం పెద్దగా ఉన్నచో ఆ సమయం సుమారుగా గంట నుండి గంటన్నర వరకు ఉంటుంది. ఆ గంట లేదా గంటన్నరలో ఒక సమయం వచ్చును. ఆ సమయంలో మానవుడు దుఆ చేసినచో అది స్వీకరించబడును. కాని ఆ 90 నిమిషాల వ్యవధిలో ఆ సమయం ఎప్పుడు వస్తుంది అనేది ఎవరికి తెలియదు. మొదటి సమయంలో దుఆ స్వీకరించబడుతుందా? లేదా మధ్య సమయంలో దుఆ స్వీకరించబడుతుందా? లేకా చివరి సమయంలో దుఆ స్వీకరించబడుతుందా? అనేది ఎవరికి ఖచ్చితముగా తెలియదు. అలా 90 నిమిషాలలో ఏ నిమిషంను గూర్చి కూడ ఇది దుఆ ఆమోదించబడు సమయం అని మానవుడు

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హెూటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

SEELIN® TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday, 12-19 sep 2019 Issue No. 37-38

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

నిర్ధారించలేడు. మొత్తానికి ఆ ఘడియను 90 నిమిషాల వ్యవధిలో అన్వేషించవలసి ఉంటుంది. ఏ వ్యక్తి అయితే నిష్టతో 90 నిమిషాల వరకు దైవ స్మరణలో ఉండునో అతడే ఆ ఘడియను పొందును. శ్రద్ధను నిలుపుకోవడం అందరికి సాధ్యం కాదు. ఇది చాలా కష్టమైన పని. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) మరల ఇలా వ్రాసిరి. కొందరు 5 నిమిషాల పాటు కూడ తమ శ్రద్దను నిలుపుకోలేరు. నమాజ్ కొరకు వచ్చికూడ నమాజ్‌లో అటు ఇటు చూపులను త్రిప్పును. జుమా ప్రసంగం కంటే ముందు కొందరు సున్నతులు చదువుతుండగా నేను చూస్తుంటాను. ఒక్కసారిగా వారి చూపులు అటు ఇటు తిరుగుచుంటాయి. సున్నతుల కొరకు రెండు మూడు నిమిషాలు మాత్రమే పడుతుంది. ఆ కొద్ది సమయంలో కూడ కొన్ని సార్లు కుడివైపు చూచును, మరి కొన్ని సార్లు ఎడమవైపు చూచును. కొన్ని సార్లు నేల వైపు చూచును, మరి ఒకిన్న సార్లు ఆకాశం వైపు చూచును. రెండు మూడు నిమిషాల వరకే శ్రద్ధను నిలుపుకోలేని వారు 90 నిమిషాల వరకు దుఆలు చేయడం, దైవ స్మరణలో ఉండడం ఎలా సాధ్యమవుతుంది. (ఖుత్బాతే మహ్మూద్ సంపుటి 33, పుట161-162)

కావున ఈ ఘడియ గురించి ప్రస్తావన ఉన్నచో అందుకు కచ్చితమైన శ్రద్ధ కూడ కావలెను. ఇది చాలా శ్రమను కోరుకుంటుంది. ఇందుకోసం చాలా శ్రమించవలసి ఉంటుంది. ఇది సులవైన అంశం కాదు. అంతేగాని మనం దుఆ చేయగానే అది తీరిపోతుందని కాదు. అది ఏ ఘడియలో వచ్చునో మానవునికి తెలియదు. కావున ఇక్కడ గుర్తుంచు కోవలసిన విషయమేమనగా ఆ సమయంలో మానవుడు తన శ్రద్దకు భంగం కలుగకుండా చూసుకోవాలి. ఇది చాలా ముఖ్యం. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) తెల్పినట్లుగా ఇది సులువైన విషయం కాదు. జుమా శుభములను పొందుటకు చాలా శ్రమించవలసి ఉంటుంది.

మరల ప్రస్తావించదుచున్న అనుచరుని పేరు అబ్దుల్లాహ్ బిన్ మజ్‌వూన్ (రజి). హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మజ్‌వూన్ (రజి) ఖురేష్‌కు చెందిన బనూ జుమఅ తెగకు చెందిన వారు. వారి తల్లి పేరు సుఖైల బిన్త్ అన్‌బస్. హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్(రజి), హజ్రత్ ఖుదామ బిన్ మజ్‌వూన్ (రజి) హజ్రత్‌సాయిబ్ బిన్ మజ్‌వూన్ (రజి) సోదరులు. వీరందరు వరుసకు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి)కు మామలు అవుతారు. ఎందుకనగా హజ్రత్ ఉమర్ (రజి) వారి సోదరి జైనబ్ బిన్త్ మజ్‌వూన్‌నుని వివాహం చేసుకొనిరి.

యజీద్ బిన్ రుమాన్ ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మజ్‌వూన్ (రజి) హజ్రత్ ఖుదామా బిన్ మజ్‌వూన్ (రజి)లు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దారే అర్కమ్‌లో ప్రచార కార్యక్రమాలు ప్రారంభించక ముందే ఇస్లాంను స్వీకరించిరి. (సీరతున్నబవియ్యతు పుట 463, ) అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3,పుట 214,) ఉసదుల్ ఘాబా సంపుటి3, పుట 391)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మజ్‌వూన్ (రజి) మరియు వారి ముగ్గురు సోదరులు హజ్రత్ ఖుదామా బిన్ మజ్‌వూన్(రజి), హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ (రజి), హజ్రత్ సాయిబ్‌బిన్ మజ్‌వూన్ (రజి) ఎబిసీనియా వైపు ప్రస్థానం చేయువారిలో పాల్గొనిరి. ఎబిసీనియాలో బస చేయుచున్న సమయంలో ఖురైష్‌లందరు విశ్వసించారనే వార్త తెలియగానే తిరిగి మక్కాకు వచ్చిరి. (సీరతున్నబవియ్యా పుట 241, 267,) ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 399)

నేను కొందరు అనుచరులను గూర్చి ప్రస్తావించుచూ ఎబిసీనియా వైపు చేసిన ప్రస్థానంను గూర్చి తెల్పడం జరిగింది. ముసల్మానులపై దౌర్జన్యం అధికమైనప్పుడు ఎబిసీనియా చక్రవర్తి చాలా న్యాయబద్ధుడు, ధర్మకర్త , అతని రాజ్యంలో ఎవరికి ఎలాంటి అన్యాయం జరుగదు కావున మీరు ఎబిసీనియా వైపు ప్రస్థానం చేయమని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముసల్మానులకు సూచించిరి. ఆ కాలంలో ఎబిసీనాయాలో ఒక పటిష్టమైన క్రైస్తవ ప్రభుత్వం కొనసాగుచుండెను. అక్కడి చక్రవర్తి నజాషి అనే పేరుతో పిలువబడేవారు. మొత్తానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశం మేరకు 5వ నబ్వీ రజబ్ మాసంలో 11 మంది పురుషులు, నలుగురు మహిళలు ఎబిసీనియా వైపు ప్రస్థానం చేసిరి. వారు ప్రస్థానం చేయునప్పుడు వారి అదృష్టం కొద్ది ఆ కాలంలో పేరుగాంచిన ఓడరేవు షఅబ ప్రాంతానికి చేరుకోనేసరికి వారికి దేవుని దయ వలన ఎబిసీనియా వైపు ప్రయాణించుటకు సిద్ధముగా ఉన్న ఒక వ్యాపార నౌక అందినది. అందరు అందులో క్షేమముగా కూర్చొని ప్రయాణించిరి. ఎబిసీనియా చేరుకున్న తరువాత ముసల్మానులకు స్వతంత్రతో కూడిన జీవనం లభించసాగెను. దేవుని దయ వలన వారికి ఖురైష్‌ల దౌర్జన్యాల నుండి మోక్షం లభించినది. కాని కొందరు చరిత్ర కారులు పేర్కొన్నట్లుగా నేను ముందుగా తెల్పినట్లుగా ఆ సందేశం విని తిరిగి వచ్చిరి. ప్రస్థానం చేయు వారు ఎబిసీనియాకు వెళ్ళి చాలా రోజులు గడవక ముందే వారికి ఖురైష్‌లందరు ముసల్మానులైనారు అని ఒక పుకారు అందినది. మక్కాలో పూర్తిగా శాంతినెలకొన్నది. ఈ పుకారు వలన ముహాజిర్లు వెనుకా ముందు ఆలోచించకుండా తిరిగి మక్కాకు వచ్చిరి. వీరు మక్కా చేరుకున్నాక అది నిజం కాదని తెలిసింది. ముహాజిర్లను మక్కాకు తీసుకరావడం కొరకే అవిశ్వాసులు పన్నిన ఒక కుట్ర అని తెలిసిపోయింది. వారందరికి ఇదొక కష్ట సమయం. మరొక మార్గం లేదు. కొందరు అక్కడి నుండే తిరిగి ఎబిసీనియాకు వెళ్ళిపోయారు. మరి కొందరు ఏమి చేయాలో తెలియక మక్కాలో ఉన్నటువంటి గొప్పవారి ఆశ్రయం పొందుతూ మక్కాలోకి ప్రవేశించిరి. కాని వారి అశ్రయం కూడ చాలా కాలం వరకు కొనసాగలేదు. ఖురైష్‌లు ముసల్మానులపై దౌర్జన్య తీవ్రతను పెంచుతూ పోయారు. మక్కాలో ముసల్మానులకు ఎక్కడ కూడ ప్రశాంతత లేకుండెను. అప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థానం చేయుటకు మరల ఆదేశించిరి. ముసల్మానులు చాలా గోప్యముగా అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోసాగిరి. సమయంను చూసుకొని మెల్ళ మెల్ళగా వెళ్ళసాగిరి. అలా హిజ్రత్ పరంపర ప్రారంభమై వారి సంఖ్య 100 వరకు చేరుకొనెను. వారిలో 18 మంది మహిళలు కాగా, 82 మంది పురుషులు. అలా దీనిని రెండవ హిజ్రత్‌గా చెప్పుకోవడం జరుగుతుంది. మొత్తానికి హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మజ్‌వూన్ (రజి) మొదటి సారి ఎబిసీనియా వైపు ప్రస్థానం చేవారు కాని రెండవ సారి ప్రస్థానం చేయలేదు. కాని తరువాత మదీనా వైపు హిజ్రత్ చేసిరి.

(సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 146-149)

మొత్తానికి హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మజ్‌వూన్ (రజి) మదీనా హిజ్రత్ చేసినప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి మరియు సుహైల్ బిన్ ఉబైదుల్లాహ్ మధ్యలో సోధర బాంధవ్యమును నెలకొల్పిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 214)

మరొక కథనము ప్రకారం హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మజ్‌వూన్ మరియు ఖుత్‌బైన్ ఆమిర్‌లా మధ్య సోధర భాంధవ్యమును నెలకొల్పిరి. (ఐనుల్ అసర్, సంపుటి 1, పుట 232)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మజ్‌వూన్ (రజి) తమ ముగ్గురు సోదరులతో అనగా హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ మరియు హజ్రత్ ఖదామా బిన్ మజ్‌వూన్ (రజి) మరియు హజ్రత్ సాయిబ్ బిన్ మజ్‌వూన్ (రజి) లతో కలసి బదర్ యుద్ధములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు పాల్గొనిరి.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మజ్‌వూన్ (రజి) బదర్‌గాకుండా ఉహద్ మరియు ఖందఖ్ ఇతర యుద్ధాలలో కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొనిరి. హజ్రత్ ఉస్మాన్ (రజి) ఖిలాఫత్ కాలంలో 60వ సంవత్సరాల వయస్సులో హిజ్రి30వ సంవత్సరం మృతి చెందిరి.

అల్లాహ్ తాలా ఈ అనుచరుల స్థాయిని పెంచుగాకా! (ఆమీన్).

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz